## రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన 'తోలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సాప్ ద్వారా పంపగలరు



# తొలి ఆకాంక్ష

TGTEL/25/A1964

akankshanews.com — తెలుగు సంచలన దిన పత్రిక



## రిపోర్టర్లు కావలెను

సామాన్యుడికి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా నూతనంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగకర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాలో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు | మండల | నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :
9908333465.8333818121



ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 72 ఎడిటర్ :పెనుగొండ సతీష్ ఆదివారం 19 అక్టోబర్ 2025 పేజీలు 8 వెల 5.00


### సొంత నిర్ణయాలను
# పక్కన పెట్టండి

- ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సాగండి
- విధి నిర్వహణలో అలసత్వం తగదని గుర్తించండి
- అధికారులకు సీఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 18 : సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సాగండి..విధి నిర్వహణలో అలసత్వం తగదని గుర్తించండి అంటూ అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన చేశారు. పథకాలు, అభివృద్ధి పనుల అమల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు గడుస్తున్నా.. కొందరు అధికారుల పనితీరులో ఇంకా మార్పు రాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఎస్ రామకృష్ణారావు, సీఎంవో కార్యదర్శులతో సీఎం రేవంత్

2లో



# ప్రశాంతంగా బిసి బంద్




(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,అక్టోబర్18 : బీసీలకు రిజర్వేషన్లలో న్యాయమైన వాటా కోసం బీసీ ఐకాస చేపట్టిన బంద్ తెలంగాణ వ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్

2లో

- ర్యాలీలు..రాస్తారోకోలతో ఆందోళన
- బస్ డిపోల ముందు నేతల బైఠాయింపు
- బస్సుల బందుతో ప్రయాణికుల ఇబ్బంది
- బంద్‌లో పాల్గొన్న రాజకీయ పార్టీల నేతలు
- అంబర్‌పేటలో కిందపడ్డ హన్మంతరావు




### తెలంగాణ ఉద్యమ తరహాలో
# పోరాటం

- అప్పడే బిసిలకు రాజ్యాధికారం సాధ్యం
- బంద్‌లో పాల్గొన్న ఎంపి ఈటెల రాజేందర్






(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 18 : తెలంగాణ రాష్ట్రం ఎలా సాధ్యమైందో బీసీ రాజ్యాధికారం కూడా అలాగే సాధ్యం అవుతుందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆశయాన్ని ముద్దాడే వరకు ఐక్యంగా ఉద్యమాలు చేద్దామని బీసీ వర్గానికి పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని జూబ్లీ బస్ స్టేషన్, సికింద్రాబాద్ లో బీసీల బంద్ లో ఈటెల పాల్గొన్నారు. స్థానిక ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణంగా మద్దతు తెలిపిందని చెప్పారు. ఇందులో భాగంగానే ఈరోజు ఉదయం సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ వద్ద 'తెలంగాణ బంద్ లో పాల్గొని మద్దతు తెలిపినట్లు వివరించారు. బీసీ రిజర్వేషన్ అమలు కాదని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో చెప్పారని.. అన్నీ తెలిసినా బీసీలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. తమిళనాడు ఒక్కటి మాత్రమే నిజాయి తీగా రిజర్వేషన్లు అమలు చేసిందని చెప్పారు. పెరియార్ మొదలు అనేక గొప్ప ఉద్యమాలు జరిగాయని అన్నారు. 21 మంది రిటైర్డ్ ఐఏఎస్

2లో

### బలగం మొగులయ్యకు
# అండగా కెటిఆర్

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, అక్టోబర్ 18 : ఇంటి స్థల సమస్య, ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత దర్శనం మొగులయ్యకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారు. శనివారం కేటీఆర్‌ను మొగులయ్య కలిశారు. ఈ సందర్భంగా తన సమస్యను మాజీ మంత్రికి వివరించారు మొగులయ్య. తాను కట్టుకున్న ఇంటి గోడలను కబ్జాదారులు కూల్చి వేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తనకు గత ప్రభుత్వం ఇచ్చిన భూమిని కాపాడి తమ

2లో

# బిసి రిజర్వేషన్లు సాధించి తీరుతాం

- అందరి ఆమోదంతోనే ముందుకు సాగుతాం
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి



(ఆకాంక్ష న్యూస్)

ఖమ్మం,అక్టోబర్ 18 : కులగణన ఆధారంగా బీసీల రిజర్వేషన్ల కోసం శాసనసభలో అన్ని పార్టీల ఆమోదం తీసుకొని హైకోర్టు, సుప్రీంకోర్టు ద్వారా న్యాయం కోసం ముందుకెళ్లామని మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. సత్తుపల్లి లో చేపట్టిన బీసీ బంద్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ ప్రజల మనోభావాలకు తగ్గట్టుగా రాజ్యాంగబద్ధంగా అందరికీ సమన్యాయం జరిగి, రాజ్యాధికారం కల్పించాలనేదే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఉద్దేశమని పేర్కొన్నారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టారని మంత్రి తుమ్మల గుర్తు చేశారు.

2లో

### కాంగ్రెస్
# మోసపూరిత విధానాలు

- బిసి రిజర్వేషన్ల పేరుతో డ్రామాలు
- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 18 :కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలను మభ్యపెట్టాలని చూశారని.. కానీ బీసీలు వాస్తవాలను తెలుసుకున్నారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చెప్పారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో వారిని మోసం చేయడం దారుణమని పేర్కొన్నారు. చెల్లని జీవోలను, ఆర్డినెన్సును రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ బంద్ కొనసాగుతోందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ బంద్‌కు మద్దతు తెలుపుతూ బస్ భవన్‌కు బయలుదేరే ముందు తెలంగాణ భవన్ వద్ద మీడియాతో

2లో

### దండుపాళ్యం బ్యాచ్ ఎవరిదో
# ప్రజలకు బాగా తెలుసు

- అవినీతి, అక్రమాలు కప్పిపుంచుకుంటే పోవు
- హరీష్ రావు వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన శ్రీధర్ బాబు

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, అక్టోబర్ 18 : దండుపాళ్యం పాలన ఎవరిదో అందరికీ తెలుసని, అధికారంలేదన్న అసహనంతో కేబినెట్‌పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలపై తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్గత కుమ్ములాటలు కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై కట్టుకథలు అల్లి ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గత పాలనా వైఫల్యాలను దాచేందుకు మైండ్ గేమ్ ఆడుతున్నారని తెలిపారు. అవినీతి, అక్రమాలతో రాజ్యమేలిన వారు ఇప్పుడు మాపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఇలా విమర్శలు చేసి, అవినీతి, అక్రమాలను దాచుకోలేరని గట్టిగా హెచ్చరించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులందరిదీ ఒకటే జెండా, ఒకటే అజెండా అని, గత 20 నెలల్లో రాష్ట్రానికి రూ. 3.2 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని శ్రీధర్ బాబు గుర్తు చేశారు. తమ పాలన అభివృద్ధే లక్ష్యంగా నడుస్తుందని, ఎలీ లిల్లీ లాంటి అంతర్జాతీయ కంపెనీలు తెలంగాణకు రావడం తమ కృషికి నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలోని అంతర్గత కుమ్ములాటల్ని

2లో

### తెలంగాణ ఉద్యమ తరహాలో
# బిసి ఉద్యమం

- రిజర్వేషన్లు ఇచ్చే పార్టీలే బంద్‌కు మద్దతు ఇవ్వడం వింత
- ఆటోలతో ర్యాలీ నిర్వహించిన జాగృతి అధ్యక్షురాలు కవిత





(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 18 : తెలంగాణ ఉద్యమం మాదిరిగా మరో బీసీ ఉద్యమాన్ని చేపడతామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. బీసీల బంద్‌కు మద్దతుగా ఆటోలతో ర్యాలీగా బయల్దేరి హైదరాబాద్ లోని ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి మాట్లాడారు. గంటపాటు ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ బిడ్డలు తమకు రిజర్వేషన్లు కావాలని కోరుతున్నారని.. రిజర్వేషన్లు ఇచ్చే పార్టీలే బంద్ కు మద్దతు ప్రకటించటం నవ్వులాటగా ఉందని ఎద్దేవా చేశారు. దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్, బీసీ బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీలు బంద్ కు మద్దతు పేరుతో డ్రామాలు చేస్తున్నాయని మండిపడ్డారు. హంతకులే వచ్చి నివాళులు అర్పించినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బీసీ బిడ్డలను పదే పదే మోసం చేస్తున్నారని.. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి బీసీలను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ బీసీ బిడ్డల పంతం దేశానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. యూనైటెడ్ ఫూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో జాగృతి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని.. బీసీ బంద్ ను విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నట్లు తెలిపారు. బీసీల

2లో

# బంద్‌తో క్యాబ్ , ఆటోలకు డిమాండ్

- డబుల్ రేట్లు వసూలు చేయడంపై జనం ఆగ్రహం
- కరీంనగర్‌లోని హోటల్ శ్వేతపై దాడి

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 18 : తెలంగాణ వ్యాప్తంగా బీసీ బంద్ కొనసాగుతున్న వేళ ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు.. ఎక్కడికక్కడ ఆర్టీసీ బస్సుల్లో వాహనాలు నిలిచిపోయాయి. ఈ క్రమంలోనే హైదరాబాద్ లోని ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద ప్రైవేటు క్యాబ్ దందా జోరుగా సాగుతోంది. బస్సులు నడవకపోవడంతో ఎలాగూ క్యాబుల్లో ప్రయాణించాలి కాబట్టి చార్జీలు భారీగా పెంచారు. ప్రయాణికుల నుంచి అధికశాతం ఛార్జీలు వసూలు చేయడంతో లబోదిబోమంటున్నారు. ఉప్పల్ నుంచి హనుమకొండకు క్యాబ్ డ్రైవర్లు డబుల్ ఛార్జీలు వసూలుచేస్తున్నారు. సాధారణ రోజుల్లో రూ. 300 తీసుకుంటుండగా.. నేడు బంద్ ప్రభావం కారణంగా రూ. 700 వసూలు చేస్తున్నారు. నగరంలోని సిటీ బస్సులన్నీ డిపోలకే పరిమితం అవడంతో సొంత ఊర్లకు వెళ్లేవారు నానా తంటాలు పడుతున్నారు. ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుంటున్నారు. మెట్రో రైళ్ల సర్వీసులు యధావిధిగా కొనసాగుతుండటంతో మెట్రో కిక్కిరిసిపోయింది. ప్రధాన మెట్రో స్టేషన్ల వద్ద, ముఖ్యంగా ఉప్పల్, ఎల్బీ నగర్, అమీర్ పేట్ వంటి కేంద్రాల్లో భారీగా ప్రయాణికులు చేరుకుంటున్నారు. హ÷దరాబాద్‌లో ఎంజీబీఎస్ ముందు బీసీ సంఘాల నేతల ఆందోళన చేపట్టారు. జూబ్లీ బస్ స్టేషన్ లో బీసీ సంఘాలు బైఠాయించాయి. జేబీఎస్ దగ్గర బంద్‌లో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. రాజేంద్ర నగర్, దిల్‌సుఖ్‌నగర్, బండ్లగూడ, హయత్‌నగర్, బర్కత్‌పురా, ఇబ్రహీంపట్నం సహా ఆర్టీసీ డిపోల్లో

2లో

# పంజాబ్‌లోని పాక్ సరిహద్దుల్లో బండి పర్యటన

## - సరిహద్దు గ్రామాల్లో వరదబాధితులకు పరామర్శ
## - వారిని ఆదుకుంటామని మంత్రి హామీ

(ఆకాంక్ష న్యూస్)

చండీఘడ్,అక్టోబర్ 18:కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పంజాబ్ రాష్ట్రంలోని భారత్-పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. రెండ్రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం పంజాబ్ లోని అమృత్‌సర్ విచ్చేసిన కేంద్ర మంత్రి శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు గురుదాస్ పూర్ జిల్లాలోని భారత సరిహద్దుకు ఆనుకుని ఉన్న గ్రామాలను సందర్శించారు. ఇటీవల వచ్చిన భారీ వరదల పంజాబ్ రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. రాష్ట్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం దాదాపు 23 జిల్లాలు వరద ప్రభావితమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 2,097 గ్రామాలు వరద ముంపుకు గురయ్యాయి. 3,88,092 మంది ప్రజలు వరదలవల్ల నష్టపోయారు. 56 మంది మరణించారు. 5 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. ఇదులో దాదాపు 3 లక్షల ఎకరాల పంట పూర్తిగా దెబ్బతిన్నది. భారీగా ఆస్తి, పశు సంపద నష్టం సంభవించింది. 10 వేలకు పైగా ఇండ్లు ధ్వంసమయ్యాయి. రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. మరోవైపు పంజాబ్ లో వరదలతో గురుదాస్ పూర్ జిల్లా అత్యధికంగా నష్టపోయింది. ఈ జిల్లాలో 329 గ్రామాలు వరద ముంపుకు గురయ్యాయి. ఈ ఒక్క జిల్లాలోనే 1.45 వేల మంది ప్రజలు నిరాశ్రయుల య్యారు. 87 వేల 569 ఎకరాల్లో పంట పూర్తిగా దెబ్బతిన్నది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గురుదాస్ పూర్ జిల్లాలో పర్యటించారు. ప్రధానంగా ఈ జిల్లా భారత-పాకిస్తాన్ సరిహద్దులో ఉన్న 11 గ్రామాలను సందర్శించారు. డేరాబాబాద్ నానక్ ప్రాంతంలోని నంగ్లీ, ఘనియక్ బేట్, గురుచుక్, సమురాయ్, తపాలా, రన్ సేక్ తల్లాన్, డాబుర్జీ, ధర్, రహమద్ బాద్, మస్రాలా, నబీ నగర్, బర్రై గ్రామాలు ఇందులో ఉన్నాయి. తొలుత నంగ్లీ గ్రామంలో పర్యటించారు. ఈ గ్రామం పూర్తిగాట బీఎస్ఎఫ్ అధికారుల పహారాలో ఉంది. వరదలవల్ల ఈ గ్రామ ప్రజల ఇండ్లల్లోకి దాదాపు 20 అడుగుల మేరకు నీళ్లు వచ్చాయని, బాధితులందరికీ సురక్షితంగా పునరావాసా కేంద్రాలకు తరలించి భోజన, వసతిసహా కనీస సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఈ సదర్భంగా బీఎస్ఎఫ్ అధికారులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కు వివరించారు. వారితో కలిసి దేశ సరిహద్దు ఫెన్సింగ్ వరకు వెళ్లారు. ఆ ప్రాంతంలో జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. బైనాక్యులర్స్ ద్వారా వరద ముంపు దృశ్యాలను వీక్షించారు. ఫెన్సింగ్ అవతలి వైపు పాకిస్తాన్ సైనికులు ఎవరూ కన్పించకపోవడంతో ఇదే విషయాన్ని బీఎస్ఎఫ్ సిబ్బందిని అడిగారు. వరదలు రావడంతో సరిహద్దుకు ఆవతల గస్తీ కాస్తున్న పాకిస్తాన్ సైనికులు పత్తా లేకుండా పోయారని తెలిపారు. వెంటనే కేంద్ర మంత్రి స్పందిస్తూ వానలు, వరదలను లెక్క చేయకుండా నిరంతరం గస్తీ కాయడమే కాకుండా బాధితులను రక్షిస్తూ వారికి అన్ని విధాలా అండగా ఉన్న బీఎస్ఎఫ్ సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ సిబ్బందితో ముచ్చటించారు. వారి ధైర్యసాహసాలు, త్యాగాలను కొనియాడారు. వారితో కలిసి సెల్ఫీ దిగారు. అనంతరం నంగ్లీ గ్రామ రైతులను కలిశారు. వారి బాధలను విన్నారు. అక్కడి నుండి నేరుగా గురుచుక్ వెళ్లారు. రావి నది వరదలతో ఆ గ్రామంలోని పంటలన్నీ పూర్తిగా ధ్వంసమవడమే కాకుండా కిలోమీటర్ల మేరకు ఆ భూముల్లో మేటలు వేసి సాగుకు పనికి రాకుండా పోయిన దృశ్యాలను చూశారు. గ్రామస్తులతో సమావేశం నిర్వహించి వారు పడుతున్న బాధలను, జరిగిన నష్టాన్ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రులు, అధికారులు ముంపు ప్రాంతాల్లో పర్యటించారా? లేదా? అని అడిగితే 'ఒక్క మంత్రి, అధికారి కానీ ఇంతవరకు తమ గ్రామంలోకి అడుగు పెట్టలేదని స్థానిక రైతులు వాపోయారు. ఈ గ్రామంలో పర్యటిస్తున్న తొలి మంత్రి మీరేనని, కేంద్రమే ఆదుకోవాలని మొరపెట్టుకున్నారు. రెండేళ్లపాటు పంటలు సాగు చేసుకోవడానికి కూడా భూములు పనికిరావని, అన్ని విధాలా సాయం అందించాలని కోరారు. కేంద్ర మంత్రి పర్యటించిన ఇతర గ్రామాల్లోనూ ప్రజలంతా దాదాపు ఇదే బాధను వెలిబుచ్చారు. ఈ సందర్భంగా గురుచుర్, సమురయ్, ఘనియక్ బేట్, రన్ సేక్ తల్లాన్ గ్రామాల ప్రజలతో కేంద్ర మంత్రి మాట్లాడారు. ఆయా గ్రామాల్లోని వరద బాధితులకు నెలకు సరిపడా బియ్యం, పప్పు, మసాలా దినసులతో కూడిన 'మోడీ కిట్ల'ను కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా అందజేశారు. అనంతరం ఆయా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వరద ముంపు బాధితులు తీవ్రమైన కష్టాల్లో ఉన్న విషయాన్ని కేంద్రం గుర్తించిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆదేశాలతోనే పంజాబ్ ప్రజలకు భరోసా ఇచ్చేందుకే తాను ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు.

# కడప అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు రావాల్సిందిగా సీఎం చంద్రబాబుకు ఆహ్వానం



అమరావతి, అక్టోబర్ 18 : ప్రసిద్ధ పుణ్యక్షేత్ర మైన కడప అమీన్ పీర్ దర్గాలో జరగనున్న వార్షిక ఉర్సు మహో త్సవాలకు హాజరు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆహ్వానం అందింది. దర్గా పీఠాధి పతి హజ్రత్ కేఎస్ఎస్ ఆరిఫుల్లా హుస్సేనీ నేడు ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి ఉత్సవాలకురావాల్సిందిగా కోరారు. ఈ సంద ర్భంగా ఉర్సు వేడుకల ఆహ్వాన పత్రికను సీఎం చంద్ర బాబుకు అందజేశారు. వచ్చే నెల (నవం బర్) 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు వారు ముఖ్యమంత్రికి వివరించారు. ఏటా జరిగే ఈ వేడుకలకు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తా రని తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో పీఠాధిపతి వెంట దర్గా మేనేజర్ మొహమ్మద్ అలీ ఖాన్, బాఖీ ఉల్లాఖాన్‌లు ఉన్నారు.

# బిసి బంద్ సందర్భంగా ఉద్రిక్తత

మొదటిపేజీ తరువాయి

చేయకుండా షోరూం ఓపెన్ చేసారంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన కార్యకర్తలు షోరూం అద్దాలు ధ్వంసం చేశారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న నల్గొండ డీఎస్పీ ఘటనాస్థలాన్ని పరిశీలించారు. ఇదిలా ఉండగా.. హైదరాబాద్? సిటీలో కూడా వ్యాపారులు స్వచ్ఛందంగా షాపులు మూసివేసి బంద్? లో పాల్గొన్నారు. జూబ్లీ బస్ స్టేషన్ దగ్గర బీసీ సంఘాల నాయకులు బంద్ లో పాల్గొన్నారు. 42 శాతం కోసం బీసీల సంఘాల బంద్ పిలుపు మేరకు జూబ్లీ బస్ స్టేషన్ వద్ద బీసీ సంఘాల నేతలు బంద్ లో పాల్గొన్నారు. శేరిలింగంపల్లి లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బంద్?పాటించారు. బంద్ కారణంగా ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితం అయ్యారు. ఎంజీబీఎస్, కంటోన్మెంట్, ఫికెట్ లలో బస్సులు డిపోలలోనే ఉండిపోయాయి. మరోవైపు దిల్ సుఖ్ నగర్ డిపోలో ఆర్టీసీ కార్మికులు స్వచ్ఛందగా బీసీ బంద్? పాటించారు. దీంతో పండక్కి వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బంద్ ప్రభావం తో ఉప్పల్ మెట్రో రైలు ప్రయాణాన్ని ఎంచుకున్నారుప్రయాణికులు.

# సమభావన బిజెపి సిద్ధాంతం: మాధవ్

తిరుపతి,అక్టోబర్ 18 : బీజేపీ పార్టీకి ఒక మతాన్ని అంటకట్టడం పరికాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ అన్నారు. తిరుపతి పట్టణంలో ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడారు. సర్వధర్మ సమభావన, హైందవ ధర్మం నిత్యనూతనమనేది బీజేపీ నినాదమని స్పష్టం చేశారు. లోకాకళ్యాణార్థనీ.. అన్ని వర్గాల ప్రజల క్షేమం కోసం దేశవ్యాప్తంగా యాగాలు నిర్వహిస్తామని చెప్పారు.

# బంద్‌లో పాల్గొనని బిఆర్ఎస్, బిజెపి ముఖ్య నేతలు

మొదటిపేజీ తరువాయి

మంత్రులు శ్రీనివాస్ గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు, బీజేఎల్పీ నాయకుడు మహేశ్వర్ రెడ్డి కూడా ధర్నాల వైపు రాలేదు. దీంతో వీళ్లు ఎందుకు రాలేదనే చర్చ మొదలైంది. అదే సమయంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆందోళనలో పాల్గొన్నారు. బైక్ ర్యాలీ నిర్వహించారు. ట్యాంకు బండ్ పై బైఠాయించారు. హరీశ్ రావు, కేటీఆర్ వెలమ సామాజిక వర్గం, అదే విధంగా బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు బ్రాహ్మణ సామాజిక వర్గం.. బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి కూడా ఓసీ కావడంతోనే ఈ ఆందోళనల్లో పాల్గొనలేదా..? అన్నది హాట్ టాపిక్ గా మారింది.

# బంద్‌తో క్యాబ్ , ఆటోలకు డిమాండ్

మొదటిపేజీ తరువాయి

బస్సులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలు బంద్ చేపట్టాయి. హైదరాబాద్ లోని దిల్ సుఖ్ నగర్ బస్ డిపో వద్ద బీసీ బంద్ ఉద్ధృతంగా సాగుతోంది. ఉదయం నుంచే రో÷-డడెక్కి బీసీ సంఘాల నేతలు, వివిధ పార్టీల నాయకులు వ్యాపార సంస్థలను బంద్ చేయిస్తున్నారు. ప్రైవేటు బస్సులను అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. దీంతో పోలీసులకు, బీసీ సంఘాల నేతలకు మధ్య వాగ్వాదం చెలరేగింది. బీసీ బంద్ జరుగుతున్న వేళ కరీంనగర్‌లోని హోటల్ శ్వేత తెరచి ఉంచారు. దీంతో సీపీఐ నాయకులు హోటల్ లోకి వెళ్లి ఫర్నిచర్, సామాగ్రి ధ్వంసం చేశారు. హోటల్ మూసివేసి బంద్ లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అయినా హోటల్ నిర్వాహకులు పట్టించుకోకపోవడంతో ధ్వంసం చేశారు.

# ప్రశాంతంగా బిసి బంద్

మొదటిపేజీ తరువాయి

పాటించాయి. ఈ బంద్‌కు రాష్ట్రంలోని కాంగ్రెస్, భాజపా, భారత రాష్ట్ర సమితి, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, మావోయిస్టు పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్, మాలమహానాడు, ఆదివాసీ, గిరిజన, మైనార్టీ, విద్యార్థి, ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించాయి. అయితే బస్సుల బందుతో ప్రయాణి కులు ఇబ్బంది పడ్డారు. గ్రామాలకు వెళ్లాలనుకున్న వారు ఇబ్బందులు పడ్డారు. దీంతో బంద్ పట్ల వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. బంద్‌కు మద్దతుగా బీసీ సంఘాలు నిరనస చేపట్టాయి. జిల్లా కేంద్రాల్లోని ఆర్టీసీ డిపోల ముందు బీసీ సంఘాలు ఆందోళనకు దిగాయి. డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా ఎక్కడికక్కడ నేతలు అడ్డుకుంటున్నారు. బంద్‌లో పాల్గొని దుకాణాలు, వ్యాపార సంస్థలు మద్దతు తెలుపుతున్నాయి. బంద్ కారణంగా హైదరాబాద్‌లో పలు చోట్ల ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమిత మయ్యాయి. ఉప్పల్, చెంగిచర్ల డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా నేతలు అడ్డుకున్నారు. కూకట్‌పల్లి బస్ డిపోలో దాదాపు 125 ఆర్టీసీ బస్సులు నిలిచిపోవడంతో ప్రజా రవాణా పూర్తిగా స్తంభించిపోయింది. బంద్ కారణంగా రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. బీసీ బంద్ నేపథ్యంలో దిల్‌సుఖ్‌నగర్‌లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. దిల్‌సుఖ్‌నగర్‌లోని ఆర్టీసీ బస్ డిపోల ఎదుట, రోడ్లపై నేతలు బైఠాయించి బస్సులు నడవకుండా అడ్డుకున్నారు. కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నేతలు, కులసంఘాల నేతలు, కార్యకర్తలు బంద్‌లో పాల్గొన్నారు. బీసీ సంఘాల నేతలు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సికింద్రాబాద్‌లో బీసీ బంద్ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణెళిశ్‌తో కలిసి మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సికింద్రాబాద్‌లోని జూబ్లీ బస్టాండ్ వద్ద జరిగిన ధర్నాలో భాజపా ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఎంజీబీఎస్ వద్ద తెలంగాణ బీసీ ఐకాస నేతలు బైఠాయించి బస్సులను అడ్డుకున్నారు. మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిపో ముందు ధర్నాలో భారత రాష్ట్ర సమితి నేత శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. నిజామాబాద్, వికారాబాద్ ఆర్టీసీ డిపోల ముందు నేతలు ఆందోళనకు దిగారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ సంఘాల బంద్‌తో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. వరంగల్‌లో పలు బస్టాండ్లు వెలవెలబోయాయి. బంద్‌లో పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. బీసీ ఐకాస చేపట్టిన బంద్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా సాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. పలు చోట్ల నాయకులు నిరసనలు, ర్యాలీలు చేపట్టారు. మరోవైపు బంద్‌ను శాంతియుతంగా నిర్వహించుకోవాలని డీజీపీ సూచించడంతో ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగలేదు. హైదరాబాద్ అంబర్‌పేట్ ప్రాంతంలో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ.. బీసీ సంఘాల నాయకులు బంద్ చేపట్టారు. ఈ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది. అయితే బంద్ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు పాల్గొన్నారు. వి.హనుమంతరావుతో సహా కాంగ్రెస్ నేతలు బ్యానర్లు, ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ.. ర్యాలీగా ముందుకు సాగారు. ఈ నేపథ్యంలో ర్యాలీలో వి.హనుమంతరావు ఫ్లెక్సీ పట్టుకుని నడుస్తుండగా.. అది అడ్డువచ్చి కిందపడిపోయారు. వెంటనే స్పందించిన కాంగ్రెస్ నేతలు వి.హనుమంతరావును పైకి లేపారు. అనంతరం ర్యాలీ యథావిధిగా కొనసాగింది. వి.హనుమంతరావు కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. కాగా, బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి, కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు పాస్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# దండుపాళ్యం బ్యాచ్ ఎవరిదో ప్రజలకు బాగా తెలుసు

మొదటిపేజీ తరువాయి

కప్పిపుచ్చుకోవడానికి తమపై బురద చల్లడం మానాలని హితవు పలికారు. విజ్ఞులైన ప్రజలు మీ మైండ్ గేమ్‌లను నమ్మరని గుర్తుంచు కోవాలని, రాజకీయాలను పక్కన పెట్టి రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని బీఆర్ఎస్ నేతలకు విజ్ఞప్తి చేశారు. గత ఆర్థిక సంవత్సరం తొలి 6 నెలల్లో రూ.12, 864 కోట్ల ఎఫ్‌డీఐలు తెలంగాణకు వచ్చాయన్నారు. 33 శాతం పెరుగుదలతో దేశంలో టాప్ 3 అర్బన్ ఎఫ్‌డీఐ కేంద్రాల్లో హైదరాబాద్ ఉందని తెలిపారు. పరిశ్రమల జీఎస్‌వీఏ రూ.2.77 లక్షల కోట్లకు పెరిగిందని, ఇది జాతీయ సగటు కంటే ఎక్కువని పేర్కొన్నారు. ఇవన్నీ పట్టించుకోకుండా విమర్శలు చేస్తున్న హరీష్ రావు తదితరుల తీరుపై శ్రీధర్ బాబు మండిపడ్డారు. పదేళ్లలో చేయలేని ఎన్నో పనులను ఈ రెండేళ్ల స్వల్ప కాలంలో తాము చేసి చూపామని అన్నారు.

# సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి

మొదటిపేజీ తరువాయి

శనివారం సమావేశమయ్యారు. కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా పాతపద్ధతిలోనే పోతామంటే కుదరదని అన్నారు. అధికారులు అలసత్వం వీడి అభివృద్ధి పనులపై దృష్టిసారించాలని హితవు పలికారు. సొంత నిర్ణయాలతో అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావొద్దని సూచించారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తేనే పనులు వేగవంతమవుతాయని, ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని దిశానిర్దేశర చేశారు. ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని, పనుల పురోగతిని సమీక్షించాలన్నారు. కీలక దస్త్రాలు, పనులు ఎక్కడా ఆగిపోవడానికి వీల్లేదు. కేంద్రం నుంచి గ్రాంట్లు, నిధులు రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టాలి. ఇకపై సీఎస్, సీఎంవో అధికారులు ప్రతివారం నివేదికలు అందించాలని సీఎం ఆదేశించారు.

# బిసి రిజర్వేషన్లు సాధించి తీరుతాం

మొదటిపేజీ తరువాయి

అందరికీ విద్యా, ఉద్యోగం కల్పించాలనే గొప్ప సామాజిక విప్లవం కోసం రాహుల్ గాంధీ మేనిఫెస్టో రూపొందించారని మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. కొద్ది తేడాతో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాలేక పోయిందని అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రజలకు ఇచ్చిన మాట ప్రకామరమే.. బీసీ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగబద్ధంగా ఉన్న అధికారాలతోనే చట్టం చేశామని పేర్కొన్నారు. చట్టబద్ధత ఇవ్వాల్సిన గవర్నర్లు, రాష్ట్రపతి పట్టించుకోవడం లేదని తుమ్మల ఆరోపించారు. న్యాయబద్ధంగా చట్టసభల్లో అమలు చేసిన కూడా సాంకేతిక కారణాలతో బీసీ రిజర్వేషన్ల అమలుకు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. గుజరాత్ రాష్ట్రంలో చట్ట సవరణ ద్వారానే ప్రధానమంత్రి మోదీ బీసీగా కన్వర్ట్ అయ్యారని మంత్రి తుమ్మల తెలిపారు. నరేంద్ర మోదీ కులం బీసీ కాకపోయినా అక్కడ రాష్ట్ర ప్రభుత్వం ఆయన సామాజిక వర్గాన్ని బీసీలో చేర్చిందని పేర్కొన్నారు. బీసీగా ప్రధానమంత్రి స్థానం దక్కించుకున్న మోదీ, తెలంగాణలో బీసీలకు న్యాయం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరావు డిమాండ్ చేశారు.

# తెలంగాణ ఉద్యమ తరహాలో బిసి ఉద్యమం

మొదటిపేజీ తరువాయి

రిజర్వేషన్లు అమలు చేసేలా టెక్నికల్ గా ప్రభుత్వాలు సరైన వాదనలు వినిపించటం లేదని కవిత విమర్శించారు. ఈ కారణంగానే బీసీలకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో తీర్పులు వస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ రూల్స్ ప్రకారం జనగణన నిర్వహించలేదని చెప్పారు. జీవో 9 విషయంలో కూడా కాంగ్రెస్ కు చిత్తశుద్ధి లేదని.. అందుకే కోర్టు జీవో ను కొట్టేసిందని అన్నారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బీజేపీలకు చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. ఇప్పటికిప్పుడే ఎన్నికలు జరగాల్సినంత తొందర ఏముంది? అని ప్రశ్నించారు. మహారాష్ట్ర, తమిళనాడు లో 5 ఏళ్ల వరకు ఎన్నికలు జరగలేదని.. బీసీలకు రిజర్వేషన్ల అంశం తేలిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ లకు బిల్లులు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ వారిని ఇబ్బంది పెడుతోందన్న ÷ర్ అయ్యారు. బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన పార్టీలు చిత్తశుద్ధిగా పనిచేయాలని తాను డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు.మానవహారంలో పాల్గొన్న యూపీఎఫ్ కన్వీనర్ బొల్ల శివశంకర్ మాట్లాడుతూ.. '78 ఏళ్లుగా బీసీలు రాజ్యాధికారం కోసం కొట్లాడుతున్నారు. కానీ రాజకీయ పార్టీలు బీసీలను మోసం చేస్తున్నాయి. రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ డ్రామాలు చేస్తోంది. రాష్ట్రపతి వద్ద బిల్లును పాస్ చేయించకుండా బీజేపీ కూడా నాటకాలు ఆడుతోంది. బీఆర్ఎస్ కూడా కులగణన చేయకుండా మోసం చేసింది. జూబ్లీహిల్స్ లో బీసీల ఓట్ల కోసం కాంగ్రెస్ నాటకం చేస్తోంది. ఏ పార్టీ కూడా బీసీలకు మంచి చేయటం లేదు. బీసీలు మూడో ఫ్రంట్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. దొంగ మాటలు చెప్పే పార్టీలకు బీసీలంతా బుద్ధి చెప్పే రోజు వస్తుంది. రిజర్వేషన్ల విషయంలో తూతూ మంత్రంగా చేతులు దులుపుకునే ప్రయత్నం చేయవద్దు. బీసీలు మీ చెప్పు చేతల్లో లేరు. మీ పాపాల లెక్కను మేము రాసుకుంటాం. బీసీలను మోసం చేస్తున్న అన్ని పార్టీలకు రాబోయే రోజుల్లో బుద్ధి చెబుతాం. బీసీల పట్ల మద్దతు ఇవ్వాలని కోరుతున్నాం' అని వ్యాఖ్యానించారు.

# ప్రశాంతంగా బిసి బంద్

మొదటిపేజీ తరువాయి

కుటుంబానికి అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మొగులయ్య ఆరోగ్యం, యోగక్షేమాల గురించి కేటీఆర్ ఆరా తీశారు. కంటి చికిత్స చేయిస్తానంటూ హామీ ఇచ్చారు. కేటీఆర్‌ను కలిసిన మొగులయ్య తన కంటిచూపు మందగించిందని, చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కేటీఆర్.. మొగులయ్యకు హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్‌లో పూర్తి చికిత్సను అందించే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం గత ప్రభుత్వం తనకు హయత్‌నగర్ మండలంలో కేటాయించిన 600 గజాల స్థలం విషయంలో కొంతమంది వ్యక్తుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులు, కోర్టు కేసుల వివరాలను కేటీఆర్‌కు మొగులయ్య వివరించారు. తాను కట్టుకున్న గోడలను, ఇంటిని కూడా కూలగొట్టారని, కోర్టు కేసులు వేసి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు గత ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని కాపాడాలని కేటీఆర్‌ను కోరారు. అనేకసార్లు కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ తనకు పరిష్కారం దొరకలేదని, తనకు అండగా నిలవాలని మొగులయ్య కోరారు. దీనిపై స్పందించిన కేటీఆర్.. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ఫోన్ చేసి మాట్లాడారు. సమస్యను వెంటనే పరిష్కరించి, మొగులయ్యకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను మాజీ మంత్రి కేటీఆర్ కోరారు.

# కాంగ్రెస్ మోసపూరిత విధానాలు

మొదటిపేజీ తరువాయి

ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పెద్ద డ్రామా ఆడుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. హైకోర్టు ఇచ్చిన స్టేతో బీసీలపై కాంగ్రెస్ పార్టీ వైఖరి బట్టబయలైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసిందని ఆరోపించారు. కేవలం కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన మోసపూరిత విధానాలతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో సమస్యలు పరిష్కరించే నాధుడే కరువయ్యాడని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్నాయని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ బూటకం అని ఫైర్ అయ్యారు. మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. 'బీసీ బంద్‌లో కాంగ్రెస్, బీజేపీ పాల్గొంటున్నాయి. మొక్కుబడిగా బీసీ బంద్‌లో కాంగ్రెస్, బీజేపీ భాగస్వామ్యం కావొద్దు. బీసీలకు రాజ్యాంగ సవరణ ద్వారానే 42 శాతం రిజర్వేషన్లు వస్తాయి. బీసీ రిజర్వేషన్లు తగ్గిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి. బీసీలకు ఒక్క శాతం రిజర్వేషన్ తగ్గవద్దు' అని హెచ్చరించారు.

# తెలంగాణ ఉద్యమ తరహాలో పోరాటం

మొదటిపేజీ తరువాయి

అధికారులతో రెండేళ్లపాటు బీసీల ఆర్థిక, సామాజిక, విద్య అన్ని రంగాలపై సమగ్ర సర్వే చేసి.. ఆ రిపోర్ట్ తో రాజ్యాంగంలో 9వ షెడ్యూల్ లో చేర్చారని గుర్తు చేశారు. తెలంగాణలోనూ కేసీఆర్ ఒకసారి సర్వే చేసి బీసీ కమిషన్ వేశారని.. ఎన్ని వేసిన నిజాయితీ లేదు కాబట్టి అమలు కాలేదని విమర్శించారు. ప్రభుత్వం కూడా పేరుకు కమిషన్లు వేశారు తప్ప నిజాయితీ లేదని దుయ్యబట్టారు ఈటల. లెక్కలు తీశారు.. కానీ అవన్నీ తప్పుల తడక అని విమర్శించారు. 52 శాతం ఉంటే 42 శాతం అని కాకి లెక్కలు చెప్తున్నారని మండిపడ్డారు. తాను చెప్పేది అబద్ధమైతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. తాను మాట్లాడిన మాటలపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని అన్నారు. తామెంత మంది ఉన్నామో.. తమకు అంత కావాలని అన్నారు. యాచించే స్థాయిలో కాదు శాసించే స్థాయిలో బీసీలు ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అయినా.. స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఒక్క బీసీ, ఒక ట్రైబల్ ముఖ్యమంత్రి కాలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో బీసీలు 8మంది మంత్రులుండాలని కానీ, ముగ్గురే ఉన్నారని ధ్వజమెత్తారు. ఉన్నా వారికి ఇచ్చిన మంత్రి శాఖలు చిన్నవే అని పేర్కొన్నారు. బీసీల పట్ల మొసలికన్నీరు కాకపోతే నామినేటెడ్ పోస్టుల్లో ఎందుకు బీసీలకు స్థానం కల్పించలేదు? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణలో బీసీని సీఎం చేస్తానని ప్రకటించిన ప్రధాని మోదీ క్యాబినెట్ లో 27మంది క్షఃఅ మంత్రులు ఉన్నారని గుర్తు చేశారు. బీజేపీ నిజాయితీని ఎవరు శంకించలేరని అన్నారు. మాదిగ రిజర్వేషన్ చేస్తామని మాట ఇచ్చి ప్రధాని అమలు చేశారని గుర్తు చేశారు. తమిళనాడులో ఏ పద్ధతి ప్రకారం చేశారో అదే పద్ధతిలో ఇక్కడ కూడా చెయ్యాలని రేవంత్ సర్కార్ ను డిమాండ్ చేశారు. ఈబంద్ కి పిలుపు ఇచ్చింది బీసీ జేఏసీ అని.. అనివార్యంగా అన్ని పార్టీలు పాల్గొనాల్సిన పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. ఈఉద్యమం ఇక్కడితో ఆగదని చెప్పారు. బీసీ బంద్ విజయవంతం కావడం తొలిసారని చెప్పుకొచ్చారు. 42 శాతం రిజర్వేషన్ల స్థానిక సంస్థలలో మాత్రమే కాదు..చట్టసభల్లోనూ వచ్చేవరకు పోరాటంఆగదని స్పష్టం చేశారు.



## రాంకిషన్ సేవలు చిరస్మరణీయం

### -డీఈవో రాదాకిషన్

మెదక్,అక్టోబర్(18) : మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగసానిపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల రాంకిషన్ పదవీ విరమణ సందర్భంగా ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈవో రాదాకిషన్ మాట్లాడుతూ రాంకిషన్ నాలుగు దశాబ్దాల విద్యా ప్రస్థానంలో అనేక మంది విద్యార్థుల జీవితాలను వెలిగించారని, సామాజిక సేవల ద్వారా చిరస్మరణీయ ముద్ర వేశారని ప్రశంసించారు. ఈ వేడుకలో డీఎస్వో రాజిరెడ్డి, కొండల్ రెడ్డి, నీలకంఠం, పీడీ ఆనందం, డాక్టర్ చంద్రశేఖర్, మధుమోహన్, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## వెంకటాపూర్ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం

మంథని, అక్టోబర్ 18(ఆకాంక్ష) : మంథని మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరంను కరీంనగర్ ప్రతిమ హాస్పిటల్ సౌజన్యతో ఏర్పాటు చేయడం జరిగిందని మంథని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొడుదుల వెంకన్న తెలిపారు. ఈ యొక్క ఉచిత మెగా వైద్య శిబిరంలో... ఆరెంద, మల్లారం, వెంకటాపూర్, స్వర్ణ పల్లి, నాగేపల్లి, అడవి సోమనపల్లి, బట్టుపల్లి, కాన్సాయిపేట్ ఈ 8 గ్రామాల ప్రజలు పాల్గొని, వైద్య సేవలను వినియోగించుకున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంకు భారీ స్పందన వచ్చిందని ఈ 8 గ్రామాల ప్రజలందరి తరపున రాష్ట్ర మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతిమ హాస్పిటల్ డాక్టర్లు, స్టాఫ్, మరియు గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## మెదక్ జిల్లా పాపన్నపేటలో బీసీ బంద్ ఘనవిజయం

మెదక్,అక్టోబర్ 18(ఆకాంక్ష) : బీసీ రిజర్వేషన్ల కోసం రాష్ట్ర బీసీ సంఘాల అధిష్ఠానం పిలుపు మేరకు పాపన్నపేట మండల వ్యాప్తంగా ఈరోజు బంద్ విజయవంతంగా సాగింది. ఉదయం నుంచే గ్రామాల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, షాపులు మూసివేయబడ్డాయి. బీసీ యువకులు బైక్ ర్యాలీలు నిర్వహిస్తూ "బీసీ జిందాబాద్" నినాదాలతో మారుమోగించారు. తలారి సత్యనారాయణ, తలారి సిద్ధేందర్, ఎర్ర చాకలి మల్లేశం, తోగితే శివయ్య, నర్సింలు మల్లేశం, గణేష్ తదితరులు బంద్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేకుండా కాంగ్రెస్-బీజేపీ డ్రామాలు చేస్తున్నాయ్... కల్వకుంట్ల కవిత

### - ఖైరతాబాద్ చౌరస్తాలో బీసీ బంద్‌కు మద్దతుగా జాగృతి మానవహారం





హైదరాబాద్,అక్టోబర్18(ఆకాంక్ష) : బీసీ రిజర్వేషన్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలు చేపట్టిన బంద్‌కు మద్దతుగా తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఖైరతాబాద్ చౌరస్తా వద్ద మానవహారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, యూనైటెడ్ పూలే ఫ్రంట్ నాయకులు, జాగృతి కార్యకర్తలు, బీసీ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బీసీల హక్కుల సాధన కోసం రాష్ట్రం వ్యాప్తంగా ఉధృతంగా కొనసాగుతున్న ఈ ఉద్యమానికి జాగృతి మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ....బీసీ బిడ్డలు తమ హక్కుల కోసం, రిజర్వేషన్ల కోసం పోరాడుతున్నారు. అయితే, వారికే రిజర్వేషన్లు ఇవ్వాల్సిన పార్టీలు బంద్‌కు మద్దతు పేరుతో నాటకాలు ఆడుతున్నాయని ఇది అసలు హాస్యాస్పదం అని వ్యాఖ్యానించారు. దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్, బీసీ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదింపజేయాల్సిన బీజేపీ ఇద్దరూ కలిసి బంద్‌కు మద్దతు పేరుతో ప్రజల కళ్లలో పొగలు కక్కుతున్నారని విమర్శించారు. హంతకులే వచ్చి నివాళులు అర్పించినట్లుగా వ్యవహరిస్తున్నారని ఘాటుగా ఆరోపించారు..బీసీ బిడ్డలను పదే పదే మోసం చేస్తున్నారనే వాస్తవాన్ని ప్రజలు గ్రహించాలని అన్నారు.స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి బీసీలను వివిధ రూపాల్లో మోసం చేశారని. తెలంగాణ ఉద్యమం ఎలా ప్రజల మనసును గెలుచుకుందో, అదే విధంగా బీసీ హక్కుల కోసం మరో మహా ఉద్యమాన్ని జాగృతి ప్రారంభించబోతోందని అన్నారు. తెలంగాణ బీసీ బిడ్డల పంతం దేశానికి ఆదర్శంగా నిలవాలని కవిత స్పష్టం చేశారు.బీసీ బంద్ విజయవంతం కావాలని ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.అలాగే రిజర్వేషన్లు సాధించేందుకు ప్రభుత్వం సరైన టెక్నికల్ వాదనలు వినిపించడం లేదని. అందుకే సుప్రీంకోర్టులో తీర్పులు బీసీలకు వ్యతిరేకంగా వస్తున్నాయని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ పాలనలో జనగణనను నిర్వహించకపోవడం వల్లే రిజర్వేషన్ల అమలు నిలిచిపోయిందని జీవో 9 విషయంలో కూడా కాంగ్రెస్ చిత్తశుద్ధిగా వ్యవహరించలేదని అందుకే కోర్టు ఆ జీవోను కొట్టివేసిందని తెలిపారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బీజేపీ ఎవరికీ చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు.ఇప్పుడే ఎన్నికలు నిర్వహించాల్సినంత తొందర ఏముంది? మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల్లో ఎన్నికలు 5 సంవత్సరాలు వాయిదా పడ్డ సందర్భాలు ఉన్నాయి. బీసీ రిజర్వేషన్ల అంశం తేలిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని ప్రజాస్వామ్య విధానంలో ఇది న్యాయమైన అభ్యర్థన అని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో సర్పంచ్‌లకు బిల్లులు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ వారిని ఇబ్బంది పెడుతోందని ప్రజాప్రతినిధులను గౌరవించని ప్రభుత్వం ఎప్పటికీ నిలవదని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీసీల రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని. చిత్తశుద్ధి ఉన్న పార్టీలు మాటలతో కాక, చట్టాలతో నిరూపించాలని. బీసీ బిడ్డల భవిష్యత్తు సురక్షితంగా ఉండేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. జాగృతి కార్యకర్తలు బీసీ ఉద్యమ పతాకాలను ఊపుతూ తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు.ఈ మానవహారం కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర సమన్వయకర్తలు, యూపీఎఫ్ నాయకులు, మహిళా కార్యకర్తలు, విద్యార్థి విభాగ సభ్యులు పాల్గొని బీసీ బంద్ విజయవంతం కావాలని పిలుపునిచ్చారు.

## అక్టోబర్ 22న జాబ్ మేళా నిర్వహణ

### జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్

పెద్దపల్లి,అక్టోబర్18(ఆకాంక్ష) : జల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు బ్రహ్మోత్సవ ఇండస్ట్రీస్ సంస్థ గర్రెపల్లి, భూపతిపూర్, సుల్తానాబాద్, పెద్దపల్లి లో ఉద్యోగాలు కల్పించుటకు అక్టోబర్ 22న బుధవారం రోజున రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.బ్రహ్మోస్ ఇండస్ట్రీస్ సంస్థ పెద్దపల్లి జిల్లాలో మిషన్ ఆపరేటర్ ,సూపర్వైజర్, ప్రొడక్షన్ ఇంచార్జ్ ,మిషన్ లేబర్, క్లర్క్, ఆఫీస్ స్టాఫ్, మొత్తం 14 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, మిషన్ ఆపరేటర్, సూపర్వైజర్, ప్రొడక్షన్ ఇంచార్జ్ పోస్టులకు పదవ తరగతి ,ఐటిఐ, డిప్లమా చేసినవారు, క్లర్క్ అండ్ ఆఫీస్ స్టాఫ్ పోస్టులకు డిగ్రీ, డిప్లమా ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18-35 లోపు ఉండాలని, తెలిపారు.ఆసక్తి ఉన్నవారు అక్టోబర్ 22న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో %=శీశీఎ చీశీ%. 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9652853295, 8985336947, 8121262441 ఫోన్ నెంబర్ లో నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## సంజీవ్ మరణవార్త తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది

### - గండు సంజీవ్ మరణించడం కాంగ్రెస్ పార్టీకీ తీరని లోటు

### - మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు





పెద్దపల్లి,అక్టోబర్18(ఆకాంక్ష) : జూలపల్లి మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గండు సంజీవ్ శుక్రవారం హైదరాబాద్ లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుతో మరణించటంతో శనివారం రోజున జూలపల్లి మండలం కాచపూర్ గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి ప్రార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించితదుపరి వారి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతి సంతాపన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు.అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి గండు సంజీవ్ అంతిమ యాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బంద్ కు పిలుపు

మెదక్, అక్టోబర్ 18(ఆకాంక్ష) : మెదక్ జిల్లా పాపన్నపేటలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ పాపన్నపేట ప్రభుత్వ పాఠశాలను ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బంద్ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పాపయ్య మాట్లాడుతూ బీసీలకు తగిన రాజకీయ, విద్యా అవకాశాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పర్వయ్య, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అశోక్, నాయకులు కృష్ణా తదితరులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి జిల్లా కోర్టులో సిపిఆర్ అవగాహన కార్యక్రమం

పెద్దపల్లి,అక్టోబర్ 18(ఆకాంక్ష):జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కోర్టు యందు సిపిఆర్ (కార్డియో పల్మనరీ రెసుసిటేషన్) పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జి శ్రీమతి సునీత కుంచాల గారి సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రామగుండం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. మౌనిక పాల్గొని సిపిఆర్ చేసే విధానంపై ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వి. వాణిశ్రీ మాట్లాడుతూ, "సమయానికి సిపిఆర్ చేయడం ద్వారా గుండె ఆగినవారికి ప్రాణం పోసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.జిల్లా జడ్జి సునీత కుంచాల మాట్లాడుతూ, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు సిపిఆర్ పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ సెక్రటరీ కె. స్వప్న రాణి, ప్రోగ్రామ్ అధికారి డా. రాజమౌళి, డా. కిరణ్ కుమార్, డా. మమతతో పాటు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



## 42% రిజర్వేషన్ అమలు చేయాలని రాస్తారోకో

ఓదెల,అక్టోబర్ 18(ఆకాంక్ష) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకత్వంలో రాస్తారోకో నిర్వహించారు. కేటీఆర్ పిలుపు మేరకు పెద్ద ఎత్తున జరిగిన ఈ ఆందోళనలో కార్యకర్తలు నినాదాలతో మార్మోగించారు. అనంతరం పోలీసులు చేరుకొని రాస్తారోకోను వీరమింపజేశారు. ఓదెల మండల వ్యాప్తంగా వ్యాపార సంస్థలు, బ్యాంకులు, విద్యాసంస్థలు బంద్‌లో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, మాజీ జడ్పీటీసీ రెడ్డి శ్రీనివాస్ గౌడ్, చర్లపల్లి సురేష్ గౌడ్, బినవేణి పర్శరాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్సై లక్ష్మీకాంతం

ప్రత్తిపాడు, : విద్యార్థి దశలో తీసుకోవలసిన జాగ్రత్తలతో పాటు ఉత్తమ విద్యను అభ్యసించి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలని ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మీకాంతం అన్నారు.శుక్రవారం ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు పలు అంశాలపై ఎస్సై లక్ష్మీకాంతం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోషల్ మీడియాలో పరిచయాలు,ఆన్లైన్ వేధింపులు,ప్రేమ పేరుతో వలవేసి చేసే ఆర్థిక,శారీరక,మానసికంగా ఇబ్బందులు,మహిళలపై జరుగుతున్న నేరాలు,ఈవ్ టీజింగ్,మరియు చట్టాలపై కూడా విద్యార్థినులకు అవగాహన కల్పించారు.

# బీసీ రిజర్వేషన్ అమలు కాకుంటే మరో తెలంగాణ ఉద్యమమే

### - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్





మంథని,అక్టోబర్ 18(ఆకాంక్ష) : బీసీ రిజర్వేషన్‌లు తీసుకువచ్చి బీసీల చేతుల్లో పెట్టాలని లేకుంటే మరో తెలంగాణ మరో తెలంగాణ ఉద్యమంలా మారుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలనే డిమాండ్‌తో బీసీ సంఘాల జేఏసీ పిలుపుమేరకు మంథనిలో చేపట్టిన బంద్‌లో ఆయన పాల్గొన్నారు. ముందుగా మహాత్మా జ్యోతిరావుపూలేకు నివాళులు అర్పించి ప్రధాన చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.ప్రధాన అంబేద్కర్ చౌరస్తాలో మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు, అనంతరం వంటావార్పు కార్యక్రమం బందులో పాల్గొన్న వారితో కలిసి సహపంక్తి బోజనం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు మేమెంతో మాకంత అని మహాత్మాజ్యోతీరావు పూలే సంకల్పించారని, పూలేను అర్థం చేసుకున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశానికి గొప్ప రాజ్యాంగం అందించారన్నారు.పూలే, అంబేద్కర్‌ను అర్థం చేసుకోక పోవడం మూలంగానే అనేక అనర్థాలు జరుగుతున్నాయని, వారిని అర్థం చేసుకున్న రోజే రాజ్యాధికారం సాధ్యమవుతుందని అన్నారు. బీసీ రిజర్వేషన్ కోసం బీసీ సంఘాల జేఏసీ పిలుపుమేరకు అన్ని రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ నాయకులు రోడ్డు మీదకు వచ్చి బంద్ మద్దతు తెలుపడం సంతోషకరమన్నారు. బిసి రిజర్వేషన్ ఉద్యమంలో పాల్గొనకపోతే తెలంగాణ ద్రోహులుగా మిగిలిపోతామని అభిప్రాయం వ్యక్తం చేశారు. కానీ అసలు బీసీ రిజర్వేషన్‌లు ఇచ్చే వారు ఎవరు తీసుకునే వారు ఎవరనే అయోమయం నెలకొనెలా అధికార పార్టీలు పాల్గొంటున్నాయన్నారు. బీసీ రిజర్వేషన్‌లు కేంద్రం ఇస్తుందా, రాష్ట్రం ఇస్తుందా అని ఆలోచించకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మద్దతుపై బీసీ సమాజం సూక్ష్మంగా ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని ఒకరిపై ఒకరు నెపం మోపి బీసీలు ఒక్కటి కాలేరనే ఆలోచనతో బీసీవర్గాల్లో చిచ్చు పెట్టి రిజర్వేషన్‌లు ఆపేందుకు కుట్రలు జరుగుతున్నాయనే అనుమానం వ్యక్తం చేశారు. అందరూ బాపనోళ్లు అయితే రొయ్యల మొలతాడు ఏడ పోయినట్లు అన్న చందంగా అన్ని పార్టీల నాయకులు బీసీ బంద్‌లో పాల్గొంటే అసలు రిజర్వేషన్‌లు ఎవరు అమలు చేయాలనే ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎలాగైతే ప్రభుత్వాల మెడలు వంచి తెలంగాణ సాధించుకున్నామో అదే రీతిలో బీసీ రిజర్వేషన్‌లు సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాహుల్ గాంధీ రోడ్లపై కాకుండా పార్లమెంట్‌లో గళమెత్తాలని, అలాగే ప్రధాని మోడీ బీసీల గురించి ఆలోచన చేయాలన్నారు. వీళ్లిద్దరు కలిసి మాట్లాడుకుంటే బీసీ రిజర్వేషన్‌లు సునాయమవుతాయనే అభిప్రాయం వ్యక్తం చేశారు. బీసీ సంఘాల పిలుపుమేరకు నియోజకవర్గంలో బంద్‌కు సహకరించిన వ్యాపార సంస్థలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# పటాకుల వల్ల కలిగే కాలుష్యం నియంత్రణకు సహకరించాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,అక్టోబర్ 18(ఆకాంక్ష) : జిల్లాలోని ప్రజలు దీపావళి పండుగ సందర్భంగా పటాకులను నిర్విరామంగా వాడకుండా, ప్రభుత్వం, తెలంగాణ పర్యావరణ నియంత్రణ మండలి (%uౌజదీ%) సూచించిన విధంగా మాత్రమే వినియోగిస్తూ కాలుష్యం నియంత్రణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తాజా నివేదిక ప్రకారం, 2024లో పటాకులు వాడే దీపావళి రోజున, కాలుష్యం సాధారణ ప్రమాణాల కంటే అధికంగా ఉన్నాయి. దీని వల్ల ప్రజారోగ్యం పై దుష్ప్రభావాలు పడే అవకాశముందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ప్రతి ఒక్కరూ ప్రభుత్వం విధించిన పరిమిత సమయాల్లో (రాత్రి 8:00 నుంచి 10:00 వరకు) మాత్రమే పటాకులు ఉపయోగించాలని, హాస్పిటల్స్, పాఠశాలలు, ఇతర శాంతి ప్రాంతాల్లో పటాకులు వాడటం పూర్తిగా నిషేధించబడిందని అన్నారు. ప్రజలందరూ శ్రద్ధగా వ్యవహరించి, పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రాంచందర్




మెదక్,అక్టోబర్18(ఆకాంక్ష) : మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగ్సాన్పల్లి గ్రామానికి చెందిన మ్యాదరి రామచందర్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామచందర్, పవన్ కళ్యాణ్ ని కుటుంబ సమేతంగా మెదక్ జిల్లాలోని ప్రసిద్ధ ఏడుపాయల శ్రీ వనదుర్గ అమ్మవారిని దర్శించుకోవాలని ఆహ్వానించారు. ఈ సందర్బంగా రామచందర్ మాట్లాడుతూ.. ఏడుపాయల దేవస్థానం మెదక్ జిల్లాలో మంజీర నది ఒడ్డున సుందరమైన ప్రకృతి వాతావరణంలో ఉండి, అమ్మవారు స్వయంగా వెలసిన శక్తిపీఠంగా గుర్తింపు పొందిందని తెలిపారు. ప్రతి ఏడాది లక్షలాది మంది భక్తులు అమ్మవారి ఆశీర్వాదం కోసం ఈ పవిత్రక్షేత్రానికి విచ్చేస్తారన్నారు. ఈ సందర్భంగా దేవస్థాన అభివృద్ధి, సౌకర్యాల విస్తరణకు సంబంధించి కూడా పవన్ కళ్యాణ్ గారికి వివరాలు అందించారు.రామచందర్ ఆహ్వానాన్ని పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్వీకరించినట్లు సమాచారం. సమీప భవిష్యత్తులో కుటుంబ సమేతంగా ఏడుపాయల వనదుర్గ అమ్మవారిని దర్శించుకునే అవకాశం ఉంటుందని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చినట్లు రామచందర్ వెల్లడించారు.తనను స్వయంగా కలిసిన పవన్ కళ్యాణ్ ని చూసి ఎంతో ఆనందంగా, అదృష్టంగా భావిస్తున్నానని రామచందర్ పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ యొక్క వినయశీలత, ఆధ్యాత్మికతపై తన కుటుంబ సభ్యులు కూడా ఆకర్షితులయ్యారని చెప్పారు. ఈ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో సాగగా, పవన్ కళ్యాణ్ గారు రామచందర్ కుటుంబ సభ్యులతో సంతోషంగా ముచ్చటించారు. పవన్ ప్రజల సేవతో పాటు దేవాలయ సంస్కృతిని కూడా గౌరవిస్తుండటం మనందరికీ గర్వకారణం," అన్నారు. ఏడుపాయల వనదుర్గ అమ్మవారి ఆలయం చారిత్రాత్మక ప్రాధాన్యత కలిగిన శక్తిపీఠమని, రాష్ట్ర స్థాయి యాత్రాకేంద్రంగా అభివృద్ధి చేయాలని భక్తులు కోరుకుంటున్నారని కూడా ఆయన పేర్కొన్నారు.





# విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యంతో చదువుకోవాలి

### - పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్

### - కేజీబీవీ విద్యార్థినీలకు అవగాహన సదస్సు

ఓదెల,అక్టోబర్ 18(ఆకాంక్ష):పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో విద్యార్థినీలకు అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధన దిశగా క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు.చదువు చెప్పిన గురువులకు పెంచిన తల్లిదండ్రులకు, పుట్టి పెరిగిన గ్రామానికి మంచి పేరు తీసుకురావడం ప్రతి విద్యార్థి ధర్మం కావాలని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు చిన్న చిన్న విషయాలకు ఆవేదనకు గురి కాకుండా, ధైర్యం, నిబద్ధతతో ముందుకు సాగాలని సూచించారు.అలాగే ఉపాధ్యాయులతో, తోటి విద్యార్థులతో క్రమశిక్షణతో స్నేహపూర్వకంగా ప్రవర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్తు ప్రణాళికతో చదువుకోవాలని, గురువుల మందలింపును శిక్షణగా తీసుకొని విద్యలో రాణించాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు బాటలు చూపించే మార్గదర్శకులు. కాబట్టి వారి సలహాలను గౌరవించాలని సూచించారు.ప్రతి విద్యార్థి భవిష్యత్తులో సమాజానికి మంచి పౌరుడిగా నిలవాలి. చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనడం కూడా అవసరం. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. మత్తు పదార్థాలు, గుట్కాలు, మద్యపానాలు జీవితాన్ని నాశనం చేస్తాయని హెచ్చరించారు. అలాగే మైనర్లు డ్రైవింగ్ చేయకూడదని, రోడ్లపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మహిళల పట్ల గౌరవభావం కలిగి ఉండాలని, అసభ్య ప్రవర్తన, ఈవ్ టీజింగ్, రాగింగ్ వంటి వాటి జోలికి వెళ్లరాదని ఆయన స్పష్టం చేశారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మన జీవితంలోని అద్దాలు. వారి సలహాలు, మార్గదర్శకతతోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు. కాబట్టి ప్రతి విద్యార్థి ఉన్నతమైన లక్ష్యాన్ని ముందుంచుకొని, నిబద్ధతతో చదువుకోవాలని ఎస్సై రమేష్ ప్రేరణాత్మకంగా సూచించారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయులు, విద్యార్థినీలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రిక్రియేషన్ క్లబ్ నూతన కార్యవర్గానికి ఘనంగా సన్మానం



పెద్దపల్లిటౌన్,అక్టోబర్18(ఆకాంక్ష) : రిక్రియేషన్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా వరుసగా నాలుగోసారి విజయగాథ రాసిన కొట్టె సదానందంని టీఎన్జీఓ సంఘం ఘనంగా సన్మానించింది. పెద్దపల్లి కలెక్టరేట్ ప్రాంగణంలోని శ్రీ అలివేలు మంగ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ కార్యక్రమం జరిగింది. టీఎన్జీఓ జిల్లా అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్,సదానందంతో పాటు కొత్తగా ఎన్నికైన కార్యవర్గాన్ని సత్కరించారు.ఈ సందర్భంగా బొంకూరి శంకర్ మాట్లాడుతూ... రిక్రియేషన్ క్లబ్ సభ్యులు ఐకమత్యంతో ముందుకు సాగి ఉద్యోగుల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్బంగా కొట్టె సదానందం మాట్లాడుతూ... ఉద్యోగుల మధ్య సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి, ఐక్యతను పెంపొందిస్తాం అని తెలిపారు. కార్యవర్గంలో ఉపాధ్యక్షుడిగా జనార్దన్ రావు, సాంస్కృతిక కార్యదర్శిగా ఎడ్ల మహేందర్, కోశాధికారిగా కేశెట్టి వేణు, సభ్యులుగా తిరుపతి, లింగారావ్, తౌడుపునూరి కృష్ణమూర్తి, వీరేశ్వర రావు, రవీందర్, సదానందం లు ఎన్నికయ్యారు.

# టపాసులు కాల్చడంలో జాగ్రత్తలు పాటించాలి

### ఈఎంఆర్ఐ స్టేట్ హెడ్ సుధాకర్



పెద్దపల్లిటౌన్,అక్టోబర్ 18(ఆకాంక్ష) : దీపావళి పండుగ సందర్భంగా టపాసులు కాల్చే సమయంలో ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ఈ ఎం ఆర్ ఐ స్టేట్ హెడ్ సుధాకర్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం టపాసులు పేల్చే సమయంలో ఆ జాగ్రత్తలు వ్యవహరిస్తూ చాలామంది ప్రమాదాల బారిన పడుతున్నారని వివరించారు. పిల్లలు బాంబులు పేల్చే సమయంలో పెద్దలు తప్పకుండా వారిని గమనిస్తూ ఉండాలని సూచించారు. తప్పకుండా వదులుగా ఉండే దుస్తులు ధరించాలని అన్నారు. బాంబులు కాల్చే సమయంలో చెప్పులు ధరించాలని, కళ్ళజోడు, మాస్క్ ధరించి బాంబులు కాల్చాలని తెలిపారు. అదేవిధంగా పండుగ సమయంలో మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి అవుతున్నారని అన్నారు. ప్రతి ఏటా ప్రమాదాల బారిన పడే వారి సంఖ్య 300కు పై గానే ఉంటుందని వివరించారు. పండుగను కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. అత్యవసర సమయాల్లో 108 సేవలను వినియోగించుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తమ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటారని వివరించారు.

# కాంగ్రెస్ పార్టీకి బీసీ బిడ్డలు తగిన గుణపాఠం చెబుతారు

### - మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



పెద్దపల్లిటౌన్,అక్టోబర్18(ఆకాంక్ష) : పెద్దపల్లి పట్టణంలో బంద్ ఫర్ జస్టిస్ కార్యక్రమం ఘనంగా జరిగింది. బీసీ సంఘాల పిలుపుతో సుమారు 500 బైక్‌లతో బీసీ యువత ర్యాలీ నిర్వహించి బస్టాండ్ చౌరస్తా వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి, ఇప్పుడు మోసం చేస్తోందని ఆరోపించారు. పార్లమెంట్‌లో చట్టం ద్వారా రిజర్వేషన్లు కల్పించాల్సింది బదులుగా, జీవో పేరుతో ప్రజలను మభ్యపెడుతోందన్నారు.బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు రాబోయే రోజుల్లో గుణపాఠం చెబుతారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే, పార్లమెంట్‌లో చట్టం చేయాలి. హామీలు నెరవేర్చలేకపోతే ఈ ప్రభుత్వం దిగిపోవాలని దాసరి మనోహర్ రెడ్డి వ్యాఖ్యానించారు.బంద్ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, మండల అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, మాజీ జెడ్పీటీసీ గంట రాములు, వంగల తిరుపతి రెడ్డి, కోయడ సతీష్ గౌడ్, సయ్యద్ మోబినోద్దీన్, లైసెట్టి బిక్షపతి, పల్లె మధు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బిల్లును వెంటనే ఆమోదించాలి

## - కాంగ్రెస్ నేతల డిమాండ్



ఓదెల,అక్టోబర్ 18(ఆకాంక్ష) : తెలంగాణ బీసీ జేఏసీ,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేటు వద్ద బీసీ బంద్ కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా చేపట్టారు. పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో కాంగ్రెస్ నాయకులు భారీగా పాల్గొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే సంకల్పంతో అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి, జీవో నంబర్ 9ను తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన విషయాన్ని నాయకులు గుర్తు చేశారు.ఈ నేపథ్యంలోనే డిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వేలాది మందితో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా గురించి ప్రస్తావిస్తూ, కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి స్పందన చూపకపోవడం విచారకరమని విమర్శించారు.తెలంగాణ నుండి ఎనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ కూడా రాష్ట్రానికి, ముఖ్యంగా బీసీలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోలేక పోవడం దురదృష్టకరమని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ బిల్లును వెంటనే పార్లమెంట్‌లో ఆమోదించి చట్టరూపం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరీ రవి గౌడ్, జంగం కొమురయ్య, గాజుల శివశంకర్, తుమ్మల బాబు, మధ్యల రామకృష్ణ, ఆసరి ఎర్రయ్య, తోట్ల ఉదయ్, మాటూరి ఎల్లయ్య, తుమ్మల సదయ్య, రాహుల్ తదితరులు పాల్గొన్నారు. ధర్నా ప్రదేశంలో "బీసీలకు న్యాయం చేయాలి %–% బీసీ బిల్లు వెంటనే ఆమోదించాలి" అంటూ నినాదాలు ఘోషించాయి. ప్రజలు, యువత, పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని కేంద్ర ప్రభుత్వ వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీసీల హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని, రాబోయే రోజుల్లో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని గుండేటి ఐలయ్య యాదవ్ స్పష్టం చేశారు.

**ఆకాంక్ష న్యూస్ ప్రత్యేక ప్రతినిధి, ఓదెల**

# కాంగ్రెస్, బీజేపీలు బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకం

## – బీఎస్పీ జిల్లా అధ్యక్షులు రాజనర్సయ్య




పెద్దపల్లిటౌన్,అక్టోబర్ 18(ఆకాంక్ష) : కాంగ్రెస్, బీజేపీ పార్టీలు బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకమని బీఎస్పీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజనర్సయ్య ఆరోపించారు. పెద్దపల్లి జిల్లా బీఎస్పీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాకా కాలేల్కర్ కమిషన్ ని అడ్డుకున్నది కాంగ్రెస్ అని విమర్శించారు. కాన్షీరామ్ పోరాటం వలనే బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యాయని తెలిపారు. రిజర్వేషన్లు అమలు చేయాల్సిన బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు రాష్ట్రంలో బందుకు మద్దతు ఇవ్వడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. లోపభూయిష్టమైన జీవో నెం.9 తెచ్చి బీసీలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ అని, బీసీ రిజర్వేషన్ల అంశంను 9వ షెడ్యూల్ లో చేర్చే అధికారం ఉన్న బీజేపీ ఎందుకు చేర్చడం లేదని నిలదీశారు. రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, మంత్రులు బీసీ రిజర్వేషన్ల అంశంను 9 వ షెడ్యూల్ లో చేర్పించాలని డిమాండ్ చేశారు. చేర్చడం చేతకాక పోతే నైతిక బాధ్యత వహించి వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జి జింక ఉదయ్, నియోజకవర్గ అధ్యక్షులు జనగామ లింగయ్య, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జనగామ మల్లేష్ , సీనియర్ నాయకులు సలిగంటి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం



పెద్దపల్లిటౌన్,అక్టోబర్ 18(ఆకాంక్ష) : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం ఆపేది లేదని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కందుల సదాశివ్ తెలిపారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సంఘాల ఆద్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర వ్యాప్త బంద్ పెద్దపల్లి జిల్లాలో విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. శనివారం పెద్దపల్లిలో జరిగిన బంద్ లో ముఖ్య అతిథిగా హాజరైన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ గౌడ్, ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్, పెద్దపల్లి మండల అధ్యక్షులు సింగారపు రవికుమార్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి కొమురయ్య యాదవ్, గుర్రాల వీరేశం, జిల్లా జనరల్ సెక్రెటరీ కందుల అశోక్ పటేల్, జిల్లా సలహాదారుడు మంద భాస్కర్ యాదవ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం పెద్దపెల్లి మండల అధ్యక్షుడు నల్లవెల్లి అశోక్, మాజీ ఎంపీటీసీ రాపోలు హనుమంతరావు, కాపులపల్లి, గోపయ్యపల్లి గ్రామ అధ్యక్షులు పెండెం అంజి, నేరెళ్ల లక్ష్మణ్, తాడవేన రవి, బుర్రగడ్డ అనిల్, తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో బందు పర్యవేక్షించారు. బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన చేపట్టి నినాదాలు చేశారు.

# బీసీల రిజర్వేషన్ కోసం బంద్

## - బీసీ ఐక్యతతోనే ఫలితం సాధ్యం: దండోల్ల సామెల్



మెదక్,అక్టోబర్ 18(ఆకాంక్ష) : రాష్ట్ర వ్యాప్తంగా బీసీల రిజర్వేషన్ సాధన కోసం జేఏసీలు ఇచ్చిన బంద్ పిలుపు నేపథ్యంలో శనివారం మెదక్‌లో బంద్‌కు విస్తృత స్థాయిలో స్పందన లభించింది. ఈ సందర్భంగా జేఏసీ పిలుపు మేరకు మందకృష్ణ మాదిగ ఆదేశాలపై బీసీ సంఘాలు, మాదిగ సంఘాలు, వివిధ ప్రజాసంఘాలు కలిసి మెదక్ కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాదిగ సంఘ నాయకుడు దండోల్ల సామెల్ మాదిగ మాట్లాడుతూ...రాష్ట్రంలో బీసీలకు వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు రావడం సమాజ న్యాయానికి పునాది. బీసీల శాతం జనాభాలో 52 శాతానికి పైగా ఉన్నా, రిజర్వేషన్లు మాత్రం 29 శాతం మాత్రమే ఉండటం అన్యాయమని" తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే రాజకీయ పార్టీలు బీసీల ఓట్లతో అధికారంలోకి వస్తూ, ఆ తర్వాత వారిని మరిచిపోతున్నాయి. ఇప్పుడు బీసీ సమాజం పార్టీలకతీతంగా ఐక్యంగా పోరాడితేనే మనకు సరైన రిజర్వేషన్ సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు. జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో మాదిగ సంఘం నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు, విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

# బిసి ప్రజాసంఘం..ఆధ్వర్యంలో బిసి బందు విజయవంతం..!

## -బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

## -బిసి ప్రజాసంఘం మండల అధ్యక్షుడు వేల్పుల అనిల్ యాదవ్



సంగెం, అక్టోబర్ 18,(ఆకాంక్ష న్యూస్): బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని బిసి ప్రజాసంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం సాంబయ్య అన్నారు.శనివారం రోజున స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పై హైకోర్టు స్టే ఇచ్చినందుకు నిరసనగా సంగెం మండల కేంద్రంలో బిసి ప్రజాసంఘం మండల అధ్యక్షుడు వేల్పుల అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులు హోటల్లు జూనియర్ కాలేజీలు ప్రయివేట్ విద్యాసంస్థలు స్కూళ్లు ప్రశాంతంగా బంద్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బీసీలకి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలన్నారు.బీసీ జనాభా 56 శాతం ఉంటే కేవలం 42 శాతం రిజర్వేషన్లు కల్పించినా కూడా కొంత మంది ఓర్వలేక పోతున్నట్లు తెలిపారు.కేవలం సర్పంచ్,ఎంపీటీసీ,వార్డు మెంబర్లకు కూడా ఓర్వకుండా కోర్ట్ లలో కేసులు వేసి నోటీకాడి ముద్దను లాగివేస్తున్నారని దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో బిసి ప్రజాసంఘం రాష్ట్ర కార్యదర్శి వాసం సురేష్,రాష్ట్ర సెక్రటరీ వీరేశం,మండల నాయకులు మద్దూరి ఈశ్వర్,రాజు,రమేష్,అనిల్,శ్రీకాంత్,మల్లేషం,విద్యార్థి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పొందిన నీరటి లావణ్య

## -పలువురి అభినందనలు




జనగాం,రఘునాథపల్లి అక్టోబర్ 18 (ఆకాంక్ష న్యూస్) : ఉస్మానియా యూనివర్సిటీ నుంచి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో నీరటి లావణ్య డాక్టరేట్ పట్టా పొందారు. జనగామ జిల్లా వెల్ది గ్రామంకు చెందిన నీరటి పద్మావతి బాలరాజు దంపతుల కూతురు లావణ్య చిన్నప్పటి నుండి విద్యలో ముందు వరుసలో ఉండేవారు. అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించి టాపర్ గా నిలిచేవారు. ఏదైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో మొదటి ప్రయత్నంలోనే మహాత్మ జ్యోతిరావు పూలే డిగ్రీ కళాశాల లెక్చరర్ ఉద్యోగం సాధించారు. కానీ ఉన్నత చదువులు చదవాలనే ఆశయంతో ఉస్మానియా యూనివర్సిటీలో కంప్యూర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో పీహెచ్ డి పూర్తి చేయగా ఈసందర్భంగా ఓయూ అధ్యాపక బృందం పీహేచ్ డి పట్టా అందించి అభినందించారు.

**డాక్టరేట్ అందుకోవడం సంతోషంగా ఉంది...**

**- నీరటి లావణ్య..**

చిన్నప్పటి నుంచి ఏదైనా సాధించాలనే పట్టుదలతో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని కష్టపడి చదవడం ద్వారానే నేడు డాక్టరేట్ అందుకోవడం చాలా సంతోషంగా ఉందని లావణ్య ఈసందర్భంగా తెలిపారు. తన చదువుకు సహకరించిన కుటుంబ సభ్యులు, ప్రొఫెసర్లకు, స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు.

**లావణ్యకు అభినందనలు..**

–తరగని ఆస్థి చదువు అని గ్రహించి పట్టుదలతో ఉన్నత చదువులు చదివి ఉస్మానియా యునివర్సిటీలో డాక్టరేట్ పట్టా పొందిన నీరటి లావణ్యకు పలువురు అభినందనలు తెలిపారు.

# అనుమతి పత్రాలు లేకుండా జనావాసాలలో దీపావళి బాంబులు అమ్ముతున్నవ్యకి

## - ఇతర ప్రాంతాలనుండి తక్కువ ధరకు తెచ్చి అమ్ముతున్న వ్యక్తి - దీపావళి బాంబులను స్వాధీనం చేసుకున్న పోలీసులు



ములుగు జిల్లా/ మంగపేట,అక్టోబర్ 18 (ఆకాంక్ష న్యూస్ ): మంగపేట పోలీస్ స్టేషన్,సబ్ ఇన్స్పెక్టర్ టీవీఆర్ సూరి కమలాపురం గ్రామానికి చెందిన తాటిపల్లి రాజేందర్ అనే వ్యక్తి ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా చిలకలూరిపేటలో గుర్తుతెలియని వ్యక్తుల వద్ద నుండి తక్కువ ధరకు దీపావళి బాంబులు కొనుగోలు చేసి జనావాసాల మధ్య గల తన ఇంటిలో అక్రమంగా నిలువ చేసినందుకు గాను తేదీ 17. 10.2025 రోజున సాయంత్రం రైడ్ చేసి సుమారు 1,89,265 /- రూపాయల విలువ గల దీపావళి బాంబులను స్వాధీనం చేసుకొని సదరు తాటిపల్లి రాజేందర్ మీద కేసు నమోదు చేయడమైనది. మంగపేట మండలంలో ఎవరైనా అనుమతి లేకుండా దీపావళి బాంబులు అమ్మిన లేదా అక్రమంగా నిలువ ఉంచుకున్న వారి మీద చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడును దీపావళి బాంబులు అమ్మే వర్తకులు తప్పనిసరిగా అగ్నిమాపక, గ్రామపంచాయతీ మరియు పోలీసు వారి అనుమతి తీసుకొని షాపుల వద్ద తగిన భద్రత ఏర్పాట్లు చేసుకొని షాపులు ఏర్పాటు చేసుకోగలరు.

**ప్రెస్ సోదరులకు విన్నపం**

1) పరిమితికి మించి వాహనాలలో ప్రయాణికులు చేరవేయరాదు..

2) సరైన అనుమతి పత్రాలు లేకుండా దీపావళి టపాసులు అమ్మ రాదు %
%వీటి గురించి కొంచెం పేపర్లో లో కవర్ చేయాలి.



## ఎమ్మెల్యే మాతృమూర్తి జ్ఞాపకార్థం "ఆవు, దూడను " భద్రకాళి గోశాలకు అందచేశారు

వరంగల్,భద్రకాళి దేవాలయం,అక్టోబర్ 18(ఆకాంక్ష న్యూస్): వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానం గోశాలకు నర్సంపేట శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవరెడ్డి గారి మాతృమూర్తి శ్రీమతి దొంతి కాంతమ్మ, తండ్రి శ్రీ నర్సింహారెడ్డి గారల జ్ఞాపకార్థం ఆవు మరియు దూడను దేవాలయ ధర్మకర్తలు శ్రీ తానుపునూరి వీరస, శ్రీ గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, శ్రీ ఓరుగంటి పూర్ణచందర్, శ్రీమతి మయూరిరామేశ్వర్రావుల సమక్షంలో దేవాలయ పర్యవేక్షకులు శ్రీ కాంతికుమార్ గారికి ఈ రోజు దేవాలయ గోశాలలో అందజేశారు.

## తెలంగాణలో భారీగా పక్కదారి పడుతున్న సన్న బియ్యం



హన్మకొండ,అక్టోబర్ 18(ఆకాంక్ష న్యూస్) : ధాన్యం కొనుగోళ్లలోనూ నకిలీ రైతుల పేర్లతో కోట్ల విలువ చేసే ధాన్యం పక్కదారి రేషన్ కార్డు లబ్ధిదారులకు ఇస్తున్న సన్న బియ్యం, గోదుమలు, ఇతర సరుకులను వారి దగ్గర తక్కువ ధరకు కొని, బయట ఎక్కువ ధరకు అమ్ముకుంటున్న దళారులు ధాన్యం కొనుగోళ్ల వద్ద కూడా నకిలీ రైతుల పేర్లను సృష్టించి, వేల క్వింటాళ్ల ధాన్యాన్ని పక్కదారి పట్టిస్తున్న రైస్ మిల్లర్లు, గోదాముల యజమానులు. కేవలం హన్మకొండ జిల్లాలోని కమలాపూర్ మండలంలోనే 8049.6 క్వింటాళ్ల అక్రమ ధాన్యాన్ని గుర్తించిన విజిలెన్స్ అధికారులు రేషన్ డీలర్లు, రైస్ మిల్లర్లు, గోదాముల యజమానులు, దళారులు అందరూ కలిసి ప్రభుత్వ ఖజానాకు వేల కోట్ల నష్టం కలిగిస్తున్నారని విజిలెన్స్ అధికారుల నివేదిక ఎన్ని సార్లు చెప్పినా ప్రభుత్వం అక్రమార్కులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, నామమాత్రంగా తనిఖీ చేసి వెళ్లిపోతున్నారని వాపోతున్న ఫిర్యాదుదారులు.






## బీసీ బందు కాంగ్రెస్ టీఆర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణ

జనగామ టౌన్:అక్టోబర్:18(ఆకాంక్ష న్యూస్): జనగామలో బిసి బంద్ సందర్భంగా కాంగ్రెస్,టిఆర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది .బీసీ ఓట్ల కోసం సీఎం రేవంత్ రెడ్డి డ్రామా ఆడుతున్నారని టిఆర్ఎస్ నాయకుడు వ్యాఖ్యానించడంతో కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు .దాడి చేసేందుకు ప్రయత్నించడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది ఇతర నాయకులు పోలీసులు జోక్యం చేసుకోవడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

## యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యం లో 419వ రోజు అన్నదాన కార్యక్రమం

హన్మకొండ,అక్టోబర్18(ఆకాంక్ష న్యూస్): యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో





హైదరాబాద్ అత్తాపూర్ కు చెందిన తలిశెట్టి పార్థసారథి నాయుడు పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు కీ.శే. తలిశెట్టి రామచంద్ర నాయుడు - కృష్ణవేణిల సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం, ములుగు రోడ్డు, హనుమకొండలో ఉన్న వృద్ధులకు 419వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తలిశెట్టి పార్థసారథి నాయుడు, తలిశెట్టి కృష్ణవేణి, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవికుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెళ్ళి కార్తిక్ గార్లు పాల్గొనడం జరిగింది.

## బీసీ బంద్ కు సంపూర్ణ మద్దతు ఇచ్చిన బిఆర్ఎస్





జనగామ జిల్లా/ పాలకుర్తి అక్టోబర్, 18(ఆకాంక్ష న్యూస్) :బీసీల 42 శాతం రిజర్వేషన్ కోసం బీసీ సంఘాలు తలపెట్టిన బీసీ బంద్ కార్యక్రమంకు పాలకుర్తి మండల,గ్రామ బిఆర్ఎస్ తరుపున పూర్తి మద్దతు ను ఇచ్చారు.పాలకుర్తి మండల కేంద్రంలో రాజీవ్ చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకులు మానవహారంలా ఏర్పడి తమ మద్దతును తెలిపారు. అవగాహన లేని హామీలతో ప్రజలను బోల్తా కొట్టించడంలో కాంగ్రెస్ ముందు స్థానంలో ఉంటుందనీ బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. తెలంగాణ బీసీ ప్రజలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూపిస్తున్న మొండి వైకిరిని ఇకనైనా మానుకోవాలని, రెండు నాలుకల మాటలు మాట్లాడడం మానుకోవాలని లేదంటే తగు మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ , నాగిరెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు కదుదుల కరుణాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు కమ్మగాని నాగన్న గౌడ్, కటబత్తిని రమేష్ ,కమ్మగాని వెంకటేశ్వర్లు,మామిండ్ల శోభన్ బాబు, యాకూబ్, రాజ్ మహమ్మద్,గాదపాక శీను, నారాయణ, ఇమామ్, రవి వర్మ ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాదులో కానిస్టేబుల్ అంత్యక్రియల్లో పాల్గొన్న ఐ.జి.పి

### - అధికార లాంచనాల మధ్య నిర్వహణ పోలీస్ కమిషనర్ వెల్లడి







పోలీస్ కమీషనర్ కార్యాలయం, నిజామాబాద్,అక్టోబర్ 18 (ఆకాంక్ష న్యూస్): హత్యకు గురైన సీసీఎస్ కానిస్టేబుల్ ఈ ప్రవెూద్ అంత్యక్రియలను అధికార లాంఛనాల మధ్య శనివారం తన స్వగృహం టౌన్ 3 పరిదిలోని న్యూ బ్యాంకు కాలనీ లో నివాళులు అర్పించారు. ఇట్టి అంత్యక్రియలలో ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, ఐ.పీ.ఎస్., మల్టీ జోన్ 1, ఐజిపి నార్త్ తెలంగాణ, హైదరాబాద్ గారు మరియు నిజామాబాదు పోలీస్ కమీషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐ. పి. ఎస్., గారు హాజరు అయి పోలీస్ శాఖ లాంఛనాలతో అంతిమయాత్రను నిర్వహించారు. అనంతరం సార్ ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. అడిషనల్ డీసీపీ ( అడ్మిన్ ) శ్రీ బస్వారెడ్డి, అతనకు డిసిపి ( ఎ. ఆర్ ) శ్రీ రామచంద్ర రావు, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, ట్రాఫిక్, ఏసీపీలు , నగర సర్కిల్ ఇన్?స్పెక్టర్లు , ఎస్సైలు , స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు, పోలీస్ వెల్ఫేర్ సంఘం ప్రతినిధులు , భారీ ఎత్తున ప్రజలు హాజరయ్యారు.





## వెలవెలబోయినజనగామ బస్టాండ్

జనగామ టౌన్:అక్టోబర్:18(ఆకాంక్ష న్యూస్): నిత్యం రద్దీగా ఉండే జనగామ జిల్లాలోని బస్టాండు బీసీ బంద్ నేపథ్యంలో ఎక్కడి బస్సులు అక్కడే డిపోలో నిలిపివేయడంతోఅన్ని షాపులు మూసివేయడంతో నిత్యం రద్దీగా ఉండే జనగామ బస్టాండ్ లో జనాలు లేక బస్సులు లేక వెలవెల బోయిన దృశ్యం.ఈ నేపథ్యంలో బీసీ బందు జనగామలోవిజయవంతం అయినట్లుగా బీసీ సంఘాల నాయకులు చెప్పడం జరిగింది.



## బీసీల రిజర్వేషన్ల అమలు కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనం

జనగామ జిల్లా/ పాలకుర్తి అక్టోబర్ ,18 (ఆకాంక్ష న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయ సాధన దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు ఒక మైలురాయిగా నిలుస్తుందని కాంగ్రెస్ బ్లాక్,మండల అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,గిరగాని కుమారస్వామిలు పేర్కొన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న వారు మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి కృషి చేయాలనే సంకల్పంతో ఎన్నో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న రిజర్వేషన్లను ఆచరణ రూపంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ వర్గాల ఆశలను నిజం చేయబోతున్న తరుణంలో కొందరి వ్యక్తిగత ప్రయోజనాల కారణంగా హైకోర్టు తాత్కాలికంగా జీవోను నిలిపివేయడం నిరాశ కలిగించిందని,బీసీలకు సరైన న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం తలవంచదని,అవసరమైతే సుప్రీంకోర్టు ద్వారా రిజర్వేషన్లు అమలులోకి వచ్చేలా కృషి చేస్తామని,ఇది రాజకీయ నిర్ణయం కాదని,సామాజిక సమానత్వానికి న్యాయానికి సంబంధించిన పోరాటమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,అనుబంధ సంఘ నాయకులు,యువజన నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## నాయి బ్రాహ్మణ ఆధ్వర్యంలో ధన్వంతరి పరివార్ క్యాలెండర్ ఆవిష్కరణ

జనగామ జిల్లా/ పాలకుర్తి అక్టోబర్, 18 (ఆకాంక్ష న్యూస్) : పాలకుర్తి మండల నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గొల్లపెల్లి సోమశేఖర్ ఆధ్వర్యంలో శ్రీ ధన్వంతరి పరివార్ జయంతి సందర్బంగా శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం ఈఓ సల్వాది మోహన్ బాబు గారు సూపరిడెంట్ వెంకటయ్య గారు మరియు వేద పండితులు రమేష్ శర్మ గారు అనీల్ శర్మ గారు నాగరాజు శర్మ గార్ల చేతుల మీద శ్రీ ధన్వంతరి పరివార్ క్యాలెండర్ ఆవిష్కరణ మరియు పాలకుర్తి మండల నాయి బ్రాహ్మణ సంఘం %ఎ% బందుకు సంపూర్ణంగా పాలకుర్తి మండల వ్యాప్తంగా బంధు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో నాయి బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు ముక్కెర సోమయ్య ప్రధాన కార్యదర్శి జంపాల సోమేశ్వర్ కోశాధికారి జంపాల కృష్ణమూర్తి ఉపాధ్యక్షులు జంపాల కృష్ణ కార్యదర్శి గొల్లపెల్లి రాజశేఖర్ ప్రచార కార్యదర్శి జంపాల శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు అన్నందాస్ హరీష్, గొల్లపెల్లి గణేష్ జంపాల సోమనర్సయ్య పగిడిపాల సోమనారాయణ పగిడిపాల అశోక్ మద్దికుంట్ల అంజయ్య మద్దికుంట్ల నర్సయ్య ముత్యాల సురేష్ ముత్యాల సందీప్ రాచురి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్యం



## నీళ్లు ఎక్కువగా తాగడం వల్ల కిడ్నీలో రాళ్లు కరిగిపోతాయా?

ప్రస్తుతం చాలామంది కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. అందులో కూడా కిడ్నీలో రాళ్ల సమస్యతో బాధపడేవాళ్ల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. అయితే కిడ్నీలో రాళ్లు ఉంటే అవి కరిగిపోవాలంటే ఎక్కువగా నీళ్లు తాగాలని డాక్టర్లు సిఫార్సు చేస్తుంటారు. అయితే ఇందులో ఎంత నిజం ఉంది? నీరు త్రాగడం వల్ల నిజంగానే మూత్రపిండాల్లో రాళ్ళు నిజంగా తొలగిపోతాయా? అయితే ఎన్ని లీటర్ల నీళ్లు తాగాలి? ఈ ప్రశ్నలకు సమాధానం ఇప్పుడు చూద్దాం.

నీరు త్రాగడం వల్ల కిడ్నీలో రాళ్ళు తొలగిపోతాయా? మూత్రపిండాల ప్రక్రియ సక్రమంగా పనిచేయడంలో నీరు ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని డాక్టర్లు చెబుతున్నారు. ఇది మలాన్ని పలుచన చేయడమే కాకుండా ఎటువంటి చికాకు లేకుండా సులభంగా బయటకు రావడానికి కూడా సహాయపడుతుంది. నీరు త్రాగడం ద్వారా ఖనిజాలు, లవణాలు మూత్రపిండాల లోపల రాళ్ల రూపంలో పేరుకుపోవు. నీటిని ఎక్కువ పరిమాణంలో తీసుకుంటే మూత్రపిండాల్లో రాళ్ల ప్రమాదాన్ని తగ్గించవచ్చు.

### ఎన్ని లీటర్ల నీళ్లు తాగాలి

ఎవరికైనా చిన్న కిడ్నీ రాయి అంటే 5 మిమీ కంటే తక్కువ రాయి కిడ్నీలో ఉంటే కొన్ని సందర్భాల్లో అది మూత్ర నాళం నుండి బయటకు వచ్చే ఛాన్స్ ఉంటుంది. ఎక్కువ నీరు త్రాగడం అంటే రోజుకు కనీసం 2.5-3 లీటర్లు లేదా 8 నుండి 12 గ్లాసుల నీళ్లు తాగితే ప్రేగు కదలికల ఫ్రీక్వెన్సీని పెంచుతుంది, ఇది చిన్న రాళ్లను బయటకు పంపడంలో సహాయపడుతుంది. అదే సమయంలో శరీరం హైడ్రేటెడ్ గా ఉంటే రాళ్ళు క్రమంగా చిన్నవి అవుతాయి. అయితే కిడ్నీలో రాయి మధ్యస్థం నుండి పెద్దది అంటే 5 మిమీ లేదా అంతకంటే పెద్దదిగా ఉంటే నీరు త్రాగటం వల్ల మాత్రమే అది కరిగిపోదు. పెద్ద రాళ్లకు..మందులు, షాక్ వేవ్ లిథోట్రిప్సీ లేదా ఆపరేషన్ అవసరం కావచ్చు. కిడ్నీలో రాళ్లు అనేది పెద్ద సమస్య కాబట్టి దీని గురించి తెలిస్తే ఆలస్యం చేయకుండా నిపుణులను సంప్రదించి తగిన చర్యలు చేపట్టడం ఉత్తమం.

## రాయలసీమ స్పెషల్ రెసిపి..

### 1000 ఏనుగుల బలం వస్తుంది,ఎలా చేసుకోవాలంటే

**రాయలసీమ అంటే ఎవరికైనా ముందుగా గుర్తుకొచ్చేది పదం పౌరుషం. రాయలసీమ వాళ్ల ఆ పౌరుషం గొడ్డుకారం నుంచే వస్తుందని చెబుతుంటారు. గొడ్డుకారం రాయలసీమ వంటకాలలో ఒక ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉంది. రాయలసీమకు చెందిన ప్రజలు ఈ గొడ్డు కారం తినేందుకు బాగా ఇష్టపడతారు. అందుకే అక్కడ ప్రతి ఒక్కరి ఇంట్లో ఏది ఉన్నా లేకున్నా గొడ్డు కారం మాత్రం తప్పక ఉంటుంది. ఈ కారం అన్నంలోకి, దోసెల్లోకి, ఇడ్లీలోకి,ఇతర టిఫిన్లలోకి చాలా బాగుంటుంది. గొడ్డు కారం తినడం వల్ల బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని డాక్టర్లు కూడా చెబుతుంటారు. అలాంటి గొడ్డుకారాన్ని రాయలసీమ స్టైల్ లో ఎలా చేసుకోవాలి,దీని తయారీకి కావాల్సిన పదార్థాలేంటో ఇక్కడ చూడండి.**



గొడ్డు కారం తయారీకి కావాల్సిన పదార్థాలు -ఎండుమిరపకాయలు-25 -ఉల్లిపాయలు- 2 -వెల్లుల్లి-12 రెబ్బలు -చింతపండు- నిమ్మపండు సైజు అంత -జీలకర్ర-1 టీస్పూన్ -ఆవాలు- 1/2 టీస్పూన్ -నూనె- 2 టేబుల్ స్పూన్లు -ఉప్ప -కరివేపాకు గొడ్డు కారం తయారీ విధానం -ముందుగా ఎండుమిర్చిని శుభ్రంగా కడిగి, వాటిని చిన్న ముక్కలుగా తుంచుకోవాలి. -ఉల్లిపాయలను కూడా చిన్నగా తరుగుకోవాలి. -వెల్లుల్లి రెబ్బలను పొట్టు తీసి వాటిని కూడా చిన్నగా తరుగుకోవాలి. -చింతపండును కొద్దిగా నీటిలో నానబెట్టాలి. -ఒక మిక్సీ జార్‌లో ఎండుమిర్చి, ఉల్లిపాయలు, వెల్లుల్లి, జీలకర్ర, ఆవాలు, ఉప్పు వేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. -గ్రైండ్ చేసిన మిశ్రమాన్ని ఒక గిన్నెలోకి తీసుకోవాలి. -నానబెట్టిన చింతపండును పిండి, దాని రసాన్ని కూడా మిశ్రమంలో కలపాలి. -స్టవ్ మీద ఒక పాన్ పెట్టి అందులో ఆయిల్ పోసి వేడి చేయాలి. -నూనె వేడెక్కిన తర్వాత కరివేపాకు వేసి వేయించాలి. -కరివేపాకు వేగిన తర్వాత గ్రైండ్ చేసిన మిశ్రమాన్ని పాన్‌లో వేసి బాగా కలపాలి. -మిశ్రమాన్ని మీడియం మంట మీద 5-




10 నిమిషాలు వేయించాలి. -కారం వేగిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసి దానిని చల్లారనివ్వాలి. అంతే గొడ్డు కారం రెడీ. ఫ్రిజ్‌లో 1-2 వారాల వరకు ఈ కారాన్ని నిల్వ చేసుకోవచ్చు. -మీరు కారంను మరింత రుచిగా చేయాలనుకుంటే, కొద్దిగా బెల్లం కూడా వేసుకోవచ్చు. -చల్లారిన తర్వాత కారాన్ని ఒక గాజు సీసాలో నిల్వ చేసుకోవాలి.

## ఈ పప్పుపై,మాంసాహారం కూడా పనికిరాదు



ఆకుకూరల్లో బచ్చలి కూర పోషకాలతో నిండి ఉన్న కూర. ఇది ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తుంది. ఇందులో ఐరన్, కాల్షియం, విటమిన్స్, యాంటీ యాక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ బచ్చలికూరతో పప్పు చేసుకుంటే ఆ రుచి అద్భుతంగా ఉంటుంది. అలాగే శరీరానికి కావాల్సిన పోషకాలు కూడా అందుతాయి. దీనిని ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

కావలసిన పదార్థాలు 1 కప్పు కందిపప్పు 2 కప్పుల సన్నగా తరిగిన బచ్చలికూర 1 ఉల్లిపాయ, సన్నగా తరిగినది 2 టమోటాలు, సన్నగా తరిగినవి 1/2 టీస్పూన్ పసుపు పొడి 1 టీస్పూన్ కారం పొడి 1/2 టీస్పూన్ ధనియాల పొడి 1/4 టీస్పూన్ జీలకర్ర పొడి రుచికి సరిపడా ఉప్పు.

2 టేబుల్ స్పూన్ల నూనె కొద్దిగా ఆవాలు కొద్దిగా జీలకర్ర 2 ఎండుమిర్చి కొద్దిగా కరివేపాకు.

తయారీ విధానం ముందుగా కందిపప్పును శుభ్రంగా కడిగి, కుక్కర్‌లో వేసి, 2 కప్పుల నీరు పోసి, 3-4 విజిల్స్ వచ్చే వరకు ఉడికించండి. ఆ తరువాత ఉడికిన పప్పును మెత్తగా చేసుకోవాలి.

ఇప్పుడు ఒక గిన్నెలో నూనె వేడి చేసి, ఆవాలు, జీలకర్ర, ఎండుమిర్చి మరియు కరివేపాకు వేసి వేయించండి. ఆ తరువాత అందులో ఉల్లిపాయ వేసి బంగారు రంగు వచ్చే వరకు వేయించండి. అనంతరం అందులో టమాటోలు వేసి మెత్తగా అయ్యేవరకు వేయించుకోవాలి. తరువాత పసుపు పొడి, కారం పొడి, ధనియాల పొడి మరియు జీలకర్ర పొడి వేసి బాగా కలపండి. అనంతరం బచ్చలికూర వేసి కొద్దిసేపు వేయించండి. అలాగే ఉడికించిన పప్పు మరియు రుచికి సరిపడా ఉప్పు వేసి కలుపుకోవాలి. ఇప్పుడు 5 నిమిషాలు ఉడికించి, వేడి వేడిగా అన్నంతో వడ్డించుకుంటే ఎంతో రుచికరమైన బచ్చలికూర పప్పు సిద్ధమైనట్లే.

## అమెరికాలో చేపల పులుసును ఇలానే చేసుకుంటారు



చేపల పులుసు అంటే ప్రతి ఒక్కరికీ ఎంతో ఇష్టం ఉంటుంది. దీనిని ఒక్కొక్కరు ఒక్కో విధంగా చేసుకుంటారు. ఇందులో దట్టించే మసాలా, ఆ చేపల ముక్కలు నోట్లోకి వెళ్ళగానే ఆహ కమ్మని రుచి కోసం అందరూ తహతహలాడుతుంటారు. మన దగ్గర ఈ చేపల పులుసును చాలా సాధారణమైన పద్ధతిలో చేసేస్తారు. కానీ అమెరికాలో ఎలా చేసుకుంటారో తెలుసా? ఈ స్టోరీలో దాని గురించి వివరించాము, పూర్తిగా చదివి అమెరికాలో చేపల పులుసును ఎలా చేసుకుంటారో తెలుసుకొని మీరూ ట్రై చేయండి.

1 %ఎస్త్ర% చేప ముక్కలు (మీరు ఏ రకమైన చేపను అయినా ఉపయోగించవచ్చు, కానీ తెలుపు చేపలు బాగుంటాయి) 2 ఉల్లిపాయలు, సన్నగా తరిగినవి 2 టమోటాలు, సన్నగా తరిగినవి 1 అల్లం ముక్క, చిన్నగా తరిగినది 4 వెల్లుల్లి రెబ్బలు, చిన్నగా తరిగినవి 2 పచ్చిమిర్చి, చీలికలు 1/2 టీస్పూన్ పసుపు పొడి 1 టీస్పూన్ కారం పొడి 1 టీస్పూన్ ధనియాల పొడి 1/2 టీస్పూన్ జీలకర్ర పొడి 1/4 టీస్పూన్ మెంతుల పొడి కొద్దిగా చింతపండు పులుసు రుచికి సరిపడా ఉప్పు కొద్దిగా నూనె కొత్తిమీర, సన్నగా తరిగినది (గార్నిష్ కోసం) తయారీ విధానం చేప ముక్కలను శుభ్రంగా కడిగి, కొద్దిగా ఉప్పు మరియు పసుపు పొడి వేసి పక్కన పెట్టండి. ఒక గిన్నెలో నూనె వేడి చేసి, అందులోనే ఉల్లిపాయలు వేసి బంగారు రంగు వచ్చే వరకు వేయించండి. అలాగే అందులోనే అల్లం, వెల్లుల్లి మరియు పచ్చిమిర్చి వేసి కొద్దిసేపు వేయించండి.

ఆ తరువాత ఆ మిశ్రమంలో టమాటోలు వేసుకోవాలి. అవి మెత్తగా అయ్యే వరకు వాటిని బాగా వేయించుకోవాలి. అనంతరం పసుపు పొడి, కారం పొడి, ధనియాల పొడి, జీలకర్ర పొడి మరియు మెంతుల పొడి వేసి బాగా కలపండి. కొద్దిసేపు ఉడికిన తరువాత అందులో చింతపండు పులుసు మరియు రుచికి సరిపడా ఉప్పు వేసి కలపండి. పులుసు బాగా మరిగి తెర్లిన తరువాత అందులో ముందుగా శుభ్రం చేసి పెట్టుకున్న చేప ముక్కలను వేసుకొని ఓ పది నిమిషాల పాటు బాగా ఉడికించుకోవాలి. అనంతరం పై నుంచి కొత్తిమీర చల్లుకుంటే ఎంత రుచికరమైన అమెరికా స్టైల్ చేపల పులుసు సిద్ధమైనట్లే.

# సినిమా న్యూస్



# కోడళ్లపై పెత్తనం చెలాయించను.. అక్కినేని అమల




అక్కినేని వారి ఇంట ఇటీవల కాలంలో రెండు పెళ్లిళ్లు జరిగాయి. నాగార్జున ఇద్దరు కుమారులు నాగచైతన్య, అఖిల్ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. 2024లో హీరోయిన్ శోభిత దూళిపాళను చైతన్య వివాహం చేసుకోగా... ఈ ఏడాదే ముంబైకి చెందిన వ్యాపారవేత్త జైనబ్ రివ్జీను అఖిల్ పెళ్లాడారు. దీంతో కొత్త కోడళ్ల రాకతో అక్కినేని వారి ఇళ్లు కలకలాడుతుంది. అయితే మామూలుగా అందరి ఇళ్లలో అత్తా- కోడళ్లు ఎలా ఉంటారో అందరీ తెలుసు.కానీ, సెలబ్రిటీలు ఎలా ఉంటారు? ఆ రిలేషన్ ఎలా మెయింటేన్ చేస్తారో తెలుసుకోవాలని చాలా మందికి ఉంటుంది. సెలబ్రిటీల ఇంట్లో అత్తా- కోడళ్ల మధ్య బాండింగ్, వాళ్లు అనుసరించే విధానాలు తెలుసుకోవాలని అనుకుంటారు. ఈ క్రమంలోనే కోడళ్లతో తన అనుబంధం గురించి నాగ్ సతీమణి అమల రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. తన కోడళ్ల గురించి గొప్పగా చెప్పారు. ఆమె కోడళ్లు బంగారం అని అన్నారు.తమ ఇంటికి శోభిత, జైనబ్ రావడంతో తనకు గర్ల్ సర్కిల్ ఏర్పడిందని అమల అన్నారు. వాళ్లు ఎప్పుడూ ఆనందంగా కనిపిస్తారని, వాళ్ల వల్లే జీవితం సరికొత్తగా మారిందని చెప్పారు. కోడళ్లతో ఉన్నప్పుడు భలే సరదాగా ఉంటుందని, ఇక వాళ్ల వ్యక్తిగత విషయాల్లో తలదూర్చనని చెప్పారు. అలాగే ఇంట్లో వాళ్లకు ఇవ్వాల్సిన స్పేస్, కావాల్సిన ఫ్రీడమ్ ఉంటాయని, కోడళ్లు ఇలాగే ఉండాలన్న పట్టింపులేమీ తనకు లేవని అమల చెప్పారు. నా కోడళ్లు ఎల్లప్పుడూ నాతోనే ఉండాలన్న నిబంధనలేవీ పెట్టను. వాళ్లు తమతమ రంగాల్లో రాణిస్తున్నారు. అలా వాళ్లు బిజీగానే ఉంటున్నారు. అంతేకానీ నాకు ప్రత్యేకంగా టైమ్ కేటాయించాలని కోరుకోను. ఇలాగే ఉండాలని డిమాండ్ కూడా చేసే అత్తను నేను కాదు. భార్యగానూ ఏనాడు అలాంటి డిమాండ్లు ఏమీ నాకు లేవు. కానీ టైమ్ దొరికినప్పుడు మాత్రం అందరం సరదాగా గడుపుతాం. ఆ కొద్ది సమయాన్ని నేను చాలా ఎంజాయ్ చేస్తాను. అని అమల చెప్పుకొచ్చారు.

# సిద్ధు 'తెలుసు కదా'.. ఓపెనింగ్స్ విషయంలో ఏం జరిగింది?



టాలీవుడ్ యంగ్ హీరో సిద్ధు జొన్నలగడ్డ రీసెంట్ గా తెలుసు కదా మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ గా రూపొందిన ఆ సినిమాకు నీరజ కోన దర్శకత్వం వహించారు. తెలుసు కదా చిత్రంతోనే డైరెక్టర్ గా పరిచయమయ్యారు. శ్రీనిధి శెట్టి, రాశీ ఖన్నా హీరోయిన్లుగా యాక్ట్ చేశారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మించిన తెలుసు కదా మూవీ.. అక్టోబర్ 17వ తేదీన దీపావళి కానుకగా గ్రాండ్ గా విడుదలైంది. అయితే ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం.. సినిమా తొలి రోజు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో రూ. 4. 8 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు తెలుస్తోంది. రూ. 2 కోట్లకు పైగా నెట్ వసూలు సాధించిందట. దీంతో ఇప్పుడు తెలుసు కదా మూవీ ఓపెనింగ్స్ కోసం సోషల్ మీడియాలో జోరుగా చర్చ సాగుతోందని చెప్పాలి. ఎందుకంటే.. టిల్లు ఫ్రాంచైజీ చిత్రాలతో సిద్ధు వేరే లెవెల్ లో క్రేజ్ సంపాదించుకున్నారు. స్టార్ బాయ్ గా మారారు. టైర్-2 హీరోగా ఉన్నారు. ఆ పరంగా చూసుకుంటే.. తెలుసు కదా ఓపెనింగ్స్ తక్కువనే అంతా అంటున్నారు. సాధారణంగా ఏ సినిమా అయినా రిలీజ్ అయ్యాక వచ్చిన టాక్ బట్టి.. వసూళ్లు పెరుగుతాయి. కానీ ముందు ప్రమోషన్స్ వల్ల ఏర్పడిన బజ్ పై ఓపెనింగ్స్ డిపెండ్ అయ్యి ఉంటాయి. ఇప్పుడు ఆ బజ్ ను క్రియేట్ చేసే విషయంలో తెలుసు కదా మేకర్స్ ఫెయిల్ అయ్యారని అనేక మంది నెటిజన్లు ఇప్పుడు అభిప్రాయపడుతున్నారు. నిజానికి సూపర్ హిట్ టిల్లు స్క్వేర్ తర్వాత సిద్ధు జాక్ మూవీ చేయగా.. డిజాస్టర్ గా మిగిలింది. మేకర్స్ కు భారీ నష్టాలు తెచ్చిపెట్టింది. దీంతో తెలుసు కదా సినిమాపై సిద్ధు ఫోకస్ పెట్టారు. కానీ ఆయన సహా మేకర్స్.. ఆడియన్స్ లో అనుకున్న స్థాయిలో బజ్ మాత్రం క్రియేట్ చేయలేకపోయారు. ప్రమోషనల్ కంటెంట్ తో అంతగా ఆకట్టుకోలేకపోయారు. ముఖ్యంగా రిలీజ్ కు ముందు మేకర్స్ విడుదల చేసిన థియేట్రికల్ ట్రైలర్.. అందరి దృష్టిని ఆకర్షించడంలో విఫలమైంది. యూత్ లో సిద్ధుకు యమా క్రేజ్ ఉన్నా.. వారిని కూడా ఆకర్షించలేదు. ట్రైలర్ లో సినిమాలో బోల్డ్ కాన్సెప్ట్ ఉందని హింట్స్ ఉండడంతో కుటుంబ ప్రేక్షకులు పెద్దగా ఆసక్తి చూపలేదు. దీంతో వివిధ కారణాల వల్ల బజ్ క్రియేట్ అవ్వలేదు. ఇప్పుడు ఓపెనింగ్స్ సాలిడ్ గా సాధించలేదు.

# ఇండస్ట్రీలో అడుగు పెట్టిన 10 ఏళ్ల తర్వాత..!




మలయాళి ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ ప్రేమమ్ సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టి సరిగ్గా దశాబ్ద కాలం పూర్తి చేసుకుంది. సాధారణంగా హీరోయిన్స్ అయిదు పది ఏళ్లకే కనుమరుగు కావడం మనం చూస్తున్నాం. అతి కొద్ది మంది మాత్రమే పదేళ్ల తర్వాత కూడా కొనసాగుతూ వస్తున్నారు. ఆ కొద్ది మంది జాబితాలో ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ చేరింది. మలయాళ ప్రేమమ్ సినిమా విడుదల అయ్యి పదేళ్లు పూర్తి అయింది, ఈ పదేళ్ల కాలంలో వరుసగా సినిమాలు చేస్తున్న అనుపమ ఇంకా కూడా బిజీ బిజీగానే సినిమాలను చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా తనకు దక్కిన ఆఫర్లను సద్వినియోగం చేసుకుంటూ కెరీర్‌లో ముందుకు వెళ్తున్న అనుపమ పరమేశ్వరన్ ఇప్పుడు సౌత్ ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో అత్యధిక సినిమాలు చేస్తున్న హీరోయిన్‌గా నిలిచింది. ప్రేమమ్ సినిమాతో ఇండస్ట్రీలో ఎంట్రీ అనుపమ పరమేశ్వరన్ ప్రస్తుతం చేతిలో మూడు నాలుగు సినిమాలతో బిజీగా ఉంది. విశేషం ఏంటంటే ఈ ఏడాది ఇప్పటికే నాలుగు సినిమాలతో అనుపమ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. డ్రాగన్ సినిమాతో ఈ ఏడాదిని ఆరంభించిన అనుపమ పరమేశ్వరన్ మంచి పేరును సొంతం చేసుకుంది. ఆ సినిమా కమర్షియల్‌గా మంచి విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో ఈ అమ్మడు మరిన్ని ఆఫర్లు సొంతం చేసుకుంది. ఆ సినిమా తమిళ్‌లో రూపొంది తెలుగులో కూడా విడుదల అయ్యి మంచి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. ఆ తర్వాత జానకీ వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ సినిమాతో వచ్చింది. ఆ సినిమాతో విమర్శకుల ప్రశంసలను అనుపమ దక్కించుకుంది. ఆ తర్వాత పరదా, కిష్కిందాపురి సినిమాలతోనూ వచ్చింది. ఈ ఏడాదిలో నాలుగు సినిమాలు చేసిన అనుపమ మరో రెండు సినిమాలతో రాబోతుంది. అనుపమ పరమేశ్వరన్ బ్యాక్ టు బ్యాక్ మూవీస్ అతి త్వరలోనే మలయాళ మూవీ ది పెట్ డిటెక్టివ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆ సినిమా ఫలితంపై మేకర్స్ చాలా కాన్ఫిడెన్స్‌తో కనిపిస్తున్నారు. అంతే కాకుండా సినిమాలో అనుపమ పరమేశ్వరన్ నటనకు మంచి మార్కులు పడుతాయి అనే విశ్వాసంను వ్యక్తం చేస్తున్నారు. అనుపమ ముందు బైసన్ అనే మరో భారీ సినిమా ఉంది. తమిళ్‌లో రూపొందిన ఆ సినిమాను ఇదే ఏడాది చివరి వరకు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే విధంగా ప్లాన్ చేస్తున్నారు. ఈ స్థాయిలో అనుపమ సినిమాలు ప్రేక్షకుల ముందుకు రావడం అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా ఈ ఏడాదిలో భారీ బడ్జెట్ సినిమాలు, లేడీ ఓరియంటెడ్ సినిమాలతో అనుపమ రావడం ద్వారా మంచి పేరు సొంతం చేసుకుంది. హీరోయిన్‌గా అనుపమ కి ఈ ఏడాది మంచి పేరును తెచ్చి పెట్టింది. లాక్‌డౌన్ సినిమాతో వచ్చే ఏడాది... వచ్చే ఏడాది ఆరంభంలోనే లాక్‌డౌన్ సినిమాతోనూ వచ్చేందుకు అనుపమ రెడీ అవుతోంది. ఇండస్ట్రీలో అడుగు పెట్టిన పదేళ్ల తర్వాత ఏడాదికి ఆరు సినిమాలతో రావడం అనేది చాలా పెద్ద విషయంగా చెప్పుకోవచ్చు. సోషల్ మీడియాలో ప్రస్తుతం అనుపమ రికార్డ్ గురించి ప్రముఖంగా చర్చ జరుగుతోంది. గత ఏడాది మూడు సినిమాలతో వచ్చిన అనుపమ ఈసారి ఏకంగా ఆరు సినిమాలతో వచ్చింది. వచ్చే ఏడాది కూడా ఇదే స్థాయిలో ఆమె సినిమాలు రావాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# నేనేమీ పర్ఫెక్ట్ కాదు, తప్పులు చేశా! కానీ..



సౌత్ స్టార్ హీరోయిన్ సమంత వివిధ రీజన్స్ తో ఈ మధ్య ఎక్కువగా వార్తల్లో నిలుస్తున్నారు. మయోసైటిస్ కారణంగా సినిమాల నుంచి కాస్త బ్రేక్ తీసుకున్న సమంత, దాన్నుంచి కోలుకుని ఇప్పుడు మళ్లీ స్క్రీన్ పై సందడి చేయడానికి రెడీ అయ్యారు. కెరీర్లో బిజీ అయ్యేందుకు ప్రయత్నిస్తూ, అందులో భాగంగానే సినిమాలు, బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్ తో బిజీ అవుతున్నారు. ఎన్నో ఎదురుదెబ్బలు తిన్నా రీసెంట్ గా ఎన్డీ టీవీ వరల్డ్ సమ్మిట్ లో పాల్గొన్న సమంత ఆ కార్యక్రమంలో తన కెరీర్ తో పాటూ పర్సనల్ విషయాల గురించి కూడా ప్రస్తావించారు. తన లైఫ్ లో జరిగిన ప్రతీదీ ప్రజల సమక్షంలోనే జరిగిందని చెప్పిన సమంత, హెల్త్ విషయంలో ఎంతో ఇబ్బంది పడ్డానని, అయినప్పటికీ ఆ టైమ్ లో తనపై ఎన్నో విమర్శలొచ్చాయని, సోషల్ మీడియాలో అలా ఉండబట్టే ఇలా జరిగిందని తీర్పులు కూడా ఇచ్చేశారని, తన లైఫ్ లో జరిగే వాటికి తనక్కూడా ఆన్సర్ తెలియదని, కానీ వాటి గురించే మాట్లాడాల్సి వస్తుందని, తానేమీ పర్ఫెక్ట్ కాదని, తాను కూడా జీవితంలో తప్పులు చేసి ఉండొచ్చని, ఎదురుదెబ్బలు తిన్నానని, కానీ ఇప్పుడు బెటర్ అయ్యానని చెప్పుకొచ్చారు సమంత. అందుకే పుష్పలో ఐటెం సాంగ్ చేశా ఎంత స్టార్ హీరోయిన్ అయినప్పటికీ సమంత ఇమేజ్ కు ఓ తరహా పాత్రలే వచ్చేవి. అందుకే ఇమేజ్ మేకింగ్ కంటే సెల్ఫ్ ఛాలెంజ్ ముఖ్యమని భావించిన సమంత తన కెరీర్ ను నెక్ట్స్ లెవెల్ కు తీసుకెళ్లే పాత్రలు చేయాలని కోరుకుని అందులో భాగంగానే పుష్పలో ఐటెం సాంగ్ చేసినట్టు చెప్పుకొచ్చారు. ఐటెం సాంగ్ చేయాలనే డెసిషన్ తన పర్సనల్ అని, తన బౌండరీస్ ఏంటో తెలుసుకోవడానికే తాను ఆ సాంగ్ ను చేశానని ఆమె పేర్కొన్నారు. పట్టించుకోవడం మానేశా తాను సెక్సీగా ఉంటానని తనకే అనిపించలేదని, అందుకే డైరెక్టర్లు కూడా తనకు బోల్డ్ క్యారెక్టర్లు ఇవ్వలేదని చెప్పిన సమంత, పుష్పలో ఐటెం సాంగ్ రూపంలో తనకు ఛాన్స్ రావడంతో దాన్ని ఛాలెంజ్ గా తీసుకుని తన లిమిట్స్ ఏంటో తెలుసుకోవాలనుకున్నానని, ఎవరూ ఊహించని విధంగా ఊ అంటావా సాంగ్ కు నేషనల్ లెవెల్ లో గుర్తింపు వచ్చిందని సమంత చెప్పారు. గత కొన్నాళ్లుగా తాను అన్నింటినీ పట్టించుకోవడం మానేశానని చెప్తున్న సమంత, క్రమశిక్షణ, ప్రశాంతతకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు. ప్రతీ ఒక్కరికీ ఆశయాలు ఉండాలని, ఆ ఆశయాలకు ఓ ఉద్దేశం కూడా తోడవ్వాలని సమంత సూచించారు. కాగా సమంత ఆఖరిగా సిటాడెల్ లో కనిపించారు.

# కీర్తి సురేష్ తో ఆ లక్కీ ఛాన్స్ కోసం..!



బలగం వేణు ఎల్లమ్మ సినిమా చుట్టూ జరుగుతున్న ఈ పరిణామాలు సినిమా గురించి మరింత డిస్కషన్ పాయింట్ అయ్యింది. నానితో మొదలైన ఎల్లమ్మ హీరో చర్చ నితిన్, శర్వానంద్ తో పాటు ఒక తమిళ హీరోని కూడా పరిగణలోకి తీసుకోగా ఫైనల్ గా దేవి శ్రీ ప్రసాద్ ఆ సినిమాలో ఛాన్స్ అందుకున్నాడని తెలుస్తుంది. ఐతే డీఎస్పీని ఒప్పించేలా.. అతని తెరంగేట్రం సినిమా అయ్యేందుకు ప్రేరేపించిన అంశాలు ఏంటన్నది ఆసక్తికరంగా మారింది. ఎల్లమ్మ కథ మీద వేణు చాలా రోజులు వర్క్ చేశాడు. బలగం సినిమా ఎలాగైతే రూటెడ్ లో తీసుకెళ్లాడో అలానే ఎల్లమ్మ కథ కూడా అలానే ఉంటుందట. గ్రామదేవతగా ఇప్పటికీ పల్లెల్లో వేడుకలా జరిగే అమ్మవారి పండగ.. దాని చుట్టూ ఉండే ప్రజల నమ్మకాలు.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com